
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







గణతంత్రదినోత్సవం సందర్భంగా..

చక్రవర్తి హాస్పిటల్‌లో ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ - హన్మకొండ

భారత 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్ లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మేనేజ్మెంట్ సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ ఏవి మోహన్ రెడ్డి , డాక్టర్ చంద్రిక రెడ్డి, మరియు డాక్టర్ తరుణ్ రెడ్డిలు తెలిపారు. బుధవారం హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా 60 సంవత్సరాల పైబడిన వారికి పూర్తిగా ఉచితంగా కన్సల్టేషన్ మరియు అన్ని రకాల వైద్య పరీక్షలపై 30% డిస్కౌంట్ ఇస్తున్నామని అలాగే మానసిక మరియు అంగవికలాంగులందరికీ అన్ని రకముల చికిత్సలు ఉచితంగా చూడబడతాయని అన్నారు ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని వివరాలకు 9014 833 921 సెల్ నంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అమితేష్ గౌడ్,పలమనాలజీ, డాక్టర్ వర్దల్లి రమేష్ పాల్గొన్నారు.



6కేజీల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-వెంకటాపురం



బీజాపూర్ నుంచి వెంకటాపురానికి అక్రమంగా తరలిస్తున్న 6 కేజీల గంజాయిని పట్టుకుని స్వాధీనం చేసుకుని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి నుగూరు ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. నలుపు రంగు బ్యాగు తో వస్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి ఆందోళనకు గురయ్యారు. పోలీసులు అనుమానించి బ్యాగును పరిశీలించగా 6 కేజీల గంజాయి పట్టుబడింది. తహసిల్దార్‌కు సమాచారం అందించడం తో పంచనామా నిర్వహించారు. అక్రమ రవాణా చేస్తున్న వెంగళరావు పేటకు చెందిన మౌళి , అలుబాక గ్రామానికి చిందిన కమల్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో తక్కువరేటు కు కొనుగోలు చేసి వెంకటాపురం తరలిస్తున్నట్లు నేరం ఒప్పుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చెందినట్లు ఎస్సై తెలిపారు. యువత మత్తుమందుకు బానిస కావొద్దన్నారు. కొందరు ఈజీ మనికి అలవాటు పడి పక్క రాష్ట్రంలో గంజాయి, తదితర మత్తు పదార్థాలు కొనుగోలు చేసి మండల కేంద్రానికి తరలించి విక్రయిస్తూ యువత జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అశోక్ హెచ్చరించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ఓటు ఎంతో విలువైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధం లాంటిదని ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో స్వీప్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు ప్రాధాన్యతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఓటర్ జాబితా ప్రకారం 1,02,782 మంది పురుషులు, 1,05,380 మంది స్త్రీలు 14మంది ట్రాన్స్ జెండర్‌లు మొత్తం 2,08,176మంది ఓటర్లుగా నమోదు చేసినట్టు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఫామ్ -6 (బి) పూర్తి చేసి, ఓటర్లుగా 80.78 శాతం పూర్తి చేశామన్నారు. ఎవరికైనా ఒక్కటి కంటే ఎక్కువ ప్రాంతాలలో ఓటు ఉంటే స్వతహాగా తొలగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. గరుడ ఆప్ ద్వారా ఓటర్లు ఓటును నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటర్ నమోదుకు ఎన్నికల సంఘం ఈ ఏడాదిలో 4 సార్లు జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ 1 నాటికి ఓటర్ నమోదుకు అవకాశం కల్పించడంతో పాటు 17 సంవత్సరాలు నిండిన యువత కూడా ముందస్తుగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం ఓటర్ నమోదుపై జిల్లాలో నిర్వహించిన రంగోలి, ఎలోకేషన్,వ్యాచరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఫ్రీడం ఫైటర్స్ బాసని నారాయణ, సముద్రాల సాలయ్య, చిన్నం రజమల్లుకు మేమొంటోలు అందజేసి సత్కరించారు. ఓటర్ నమోదులో ఉత్తమ సేవలందించిన డీఆర్ఓ రమాదేవి, తహసిల్దార్ ఎం సత్యనారాయణ స్వామి, పాడవ తాసిల్దార్ శ్రీనివాస్, డీటీ విజయ్‌కుమార్ గిర్ధవర్ విజేందర్, బీఎల్వోలు మాధవి, బాబురావు, స్వప్న, నిర్మలను సత్కరించారు. డీఆర్ఓ రమాదేవి, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఆర్ఓ రఫీక్, కలెక్టరేట్ ఏవో విజయభాస్కర్, తహసిల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, ఎంపీడీవో ఇక్బాల్, ఎలక్షన్ సెల్డిటి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లలో నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లలో గురువారం ఉదయం 9.00 గంటలకు గణతంత్ర దినోత్సవాలు జరుగనున్నాయి. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ బి. గోపి, హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.



గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్

నవతెలంగాణ-ములుగు

74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ములుగు కలెక్టరేట్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకొని ముస్తాబైంది. కలెక్టరేట్ ప్రాంగణంలో నేడు (గురువారం) ఉదయం 9.00గంటలకు జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య జాతీయ పతాకం ఆవిష్కరించనున్నారు. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు.

జిల్లా విద్యాశాఖ అధికారిగా రామ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిగా రామ్‌కుమార్ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకరను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏప్రిల్‌లో జరిగే పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈఓను కలిసి పూల బొకే అందించి స్వాగతం పలికారు. డీఈఓను కలిసిన వారిలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సుభాకర్ రెడ్డి, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన్, డిటిఎఫ్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యాలయ సిబ్బంది సురేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, శనిగరపు భద్రయ్య, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, సరిత, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పారాబాయిల్డ్ రైస్‌మిల్లులతో కాలుష్యం కాటు..

- ప్రజారోగ్యానికి ప్రమాదం
- నిబంధనలు బేఖాతర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



పారాబాయిల్డ్ రైస్ మిల్లుతో కాలుష్యం బారిన పడుతున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం దుర్గంపేట శివారులోని మణికంట అగ్రిటెక్ పారా బాయిల్డ్ రైస్‌మిల్లు విడుదల చేస్తున్న పొగతోపాటు, వ్యర్థపు నీటి దుర్గంధం ఇబ్బందికరంగా పరిణమించిందని వాపోతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పట్టించు కోకపోవడంతో పల్లెల్లోని ప్రజలు అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి. కాలుష్య నియంత్రణ మండ లి నియమ, నిబంధనలను సైతం మిల్లు యాజ మానులు బేఖాతర్ చేస్తుండడంతో మురుగునీరంతా ములుగు-వరంగల్ జాతీయ రహదారి పక్కనే చేరి సమస్యాత్మకంగా మారింది. ఈ మురుగునీరు సమీపంలోని ఒగ్లాపూర్ పవర్ గ్రిడ్‌కు పవర్ సరఫరా చేస్తున్న టవర్‌ను ముంచెత్తుతుండడంతో ఆ టవర్ పడిపోయే ప్రమాదముంది. భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయి. పారాబాయిల్డ్ రైస్ మిల్లు నుండి విడుదలవుతున్న దట్టమైన పొగ, బూడిద సమీపంలోని గూడెప్పాడ్, దుర్గంపేట గ్రామాలపైకి కమ్ముతుంది. పక్కననున్న పంట పొలాల ఉత్పత్తుల నాణ్యతకు బూడిద ప్రమాదకరంగా మారింది. ఆహారపదార్థాలపై కూడా పడుతుండడంతో అనారోగ్యం పాలవుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యర్థాలతో చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాపోతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి నియమ, నిబంధనలకు భిన్నంగా రైస్‌మిల్లు నడుపుతుండడం, సదరు మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు లేకపోవడం గమనార్హం.

వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏదీ ?

పారా బాయిల్డ్ రైస్ మిల్లుల నుండి విడుదలవుతున్న బూడిద, పొగ, వ్యర్థాలు ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నా అధికారులు కాసులకు కక్కుర్తి పడి ప్రేక్షకపాత్ర పోషిస్తుండడం శోచనీయం. ప్రతి పారా బాయిల్డ్ రైస్ మిల్లులో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను యాజమాన్యం ఏర్పాటు చేయాలి. మణికంఠ అగ్రిటెక్ పారాబాయిల్డ్ రైస్‌మిల్లులో మాత్రం ఏర్పాటు చేయలేదు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సైతం పర్యవేక్షణ చేయట్లేదనే ఆరోపణలొస్తున్నాయి.

ప్రమాణాలకు పాతర..

పారాబాయిల్డ్ రైస్ మిల్లులు కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. స్టాకును మూసివేసిన గోదాములలో మాత్రమే నిల్వ వుంచాలనే నిబంధన ఉన్నా, ఇందుకు భిన్నంగా చాలా మిల్లుల్లో బహిర్గతంగానే స్టాకును నిల్వ చేస్తున్నారు. దీంతో గాలివీస్తే దానిమీదనున్న దుమ్ము, తవుడు గాలిలో కలిసి పంట ఉత్పత్తులపై, ఇండ్లల్లోకి చేరి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మణికంత అగ్రిటెక్ మిల్లులో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే గండ్ర

- రూ.4.67కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గణపురం





భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలో రూ. 4.67కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులను కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ప్రారంభించి వారు మాట్లాడారు. చెల్పూర్ గ్రామం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. చెల్పూర్ పరిధి జెన్కో, సింగరేణి, మెడికల్ కాలేజీ, తదితర కార్యాలయాలు జిల్లాకు అతి సమీపంలో ఉన్నాయన్నారు. దీంతో పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అబివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. చెల్పూర్ గ్రామంలో రూ.1.56కోట్లతో నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులకు, రూ.2.25 కోట్లతో గ్రామంలో అంతర్గత రోడ్ల పనులకు, రూ.86 లక్షలతో నూతనంగా నిర్మించిన చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాం. గొల్లపల్లిలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చెల్పూర్ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరుగుతుందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. రైతు సహకార బ్యాంకు ద్వారా కొత్త రుణాలను మంజూరు చేయాలని, చెల్పూర్ సొసైటీ బ్యాంకు ద్వారా కొత్త రుణాలు మంజూరు తీసి అడుగులు వేయాలని కోరారు. సొసైటీ చైర్మన్‌లు గండ్ర సత్యనారాయణరెడ్డి, పోరెడ్డి పూర్ణ చంద్రరెడ్డి, సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, పొట్ల నగేష్, నారగాని దేవేందర్ గౌడ్, మానస శ్రీనివాస్, మామిడి రవి, ఎంపీపీ కావటి రజితరవీందర్, ఎంపిటిసిలు సుధర్మ మలహల్రావు, చెన్నూరి రమాదేవి మధుకర్, మోటపోతుల శివశంకర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదలకు లాభం

చిట్యాల : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో పేద ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చింతకుంటరా మయ్య పల్లి గ్రామంలో చేపట్టిన రెండవ విడుత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. సీఆర్‌పల్లిలో ఇద్దరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, రసాయన ఎరువులతో కూడుకున్న ఆహార పదార్థాములను తినడం వల్ల కంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం మెండుగా ఉందన్నారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏఎన్‌ఎంలు, ఆశాలు పర్యవే క్షణ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల ప్రత్యేక అధికారి శైలజ, సర్పంచ్ ముకిరాల మధు వంశీకృష్ణ కైలాపూర్ సర్పంచ్ చింతల శ్వేత సుమన్, ఎంపీడీవో రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, డాక్టర్ మౌనిక, ఎండీ రాజ్ మహమ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి , నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటర్ నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ఇల్లెందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్య క్రమంలో సంబంధించిన అధికారులతో కలిసి కలెక్టర్ పాలొని మాట్లాడారు. 2011 నుండి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల ఓటరు జాబితా సవరణ పూర్తి చేసి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు అందించామని అన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం శాసన సభ ఎన్నికలు ఉండే నేపథ్యంలో మరో సారి సైతం ఓటరు జాబితా సవరణ చేపట్టి అర్హులం దరికీ ఓటు హక్కు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు దినోత్సవం వేడుకలో అందరితో ఓటు హక్కు వినియోగం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లాలో ఉన్న సినియర్ సిటిజన్‌లను సన్మానించారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను అభినందించారు. జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అదనపు కలెక్టర్ దివాకర, తహసిల్దార్‌లు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని వల్లేంకుంట గ్రామంలో మానేరు పరివాహక ప్రాంతంలో నిర్మాణం పూర్తికాని లిఫ్ట్ ఇరిగేషన్‌తోపాటు మంథని నియోజకవర్గంలో చిన్న నీటిపారుదల లిఫ్టులకు నిధులు మంజూరు చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామంలోని కాసీపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి మరమ్మత్తులు, భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం వల్లేంకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి, పలిమెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి నిధులు కేటాయించి మరమ్మత్తులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. కాసీపేట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దాదాపు మండలంలోని 2,500 ఎకరాల వరకు సాగు నీరు అందేదని, గోదావరి వరద నష్టం వల్ల లిఫ్ట్ దెబ్బ తిని పనిచేయక సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ లిఫ్టు యధావిధిగా పనిచేయడానికి రూ.60 లక్షల వరకు మరమ్మత్తుల ఖర్చు అవుతుందని ఇరిగేషన్ అధికారులు పేర్కొంటున్నారని, నిధులు కేటాయింమ చాలని కోరారు. వల్లేంకుంట లిఫ్ట్ ఇరిగేషన్ 2019 లో మొదలై 2020 వరకు సగం మాత్రమే పూర్తైందని, నిధులు లేక ఎలాంటి పనులు జరగక వల్ల దాదాపు 250 ఎకరాల వరకు సాగు నీరు అందట్లేదన్నారు. పలిమెల లిఫ్ట్ ఇరిగేషన్ కూడా గోదావరి వరద వల్ల లిఫ్టు అప్రోచ్‌లు కూలి సబ్ స్టేషన్‌లోకి నీరు చేరి దెబ్బ తిందన్నారు. ఈ లిఫ్టు ద్వారా దాదాపు 900 ఎకరాల వరకు సాగు నీరందే అవకాశం ఉందని మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి చేశారు.



మేడారంలో 'గుడిమెలిగే' పండుగ

- సమ్మక్క, సారలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- మినీ జాతర కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం, కన్నెపల్లి గ్రామాల్లో బుధవారం ఘనంగా గుడిమెలిగే పండుగను నిర్వహించారు. ఇందులో భాగంగా మేడారం సమ్మక్క పూజారులు, కన్నెపల్లిలో సారలమ్మ పూజారులు ఉదయమే ఆలయం వద్దకు చేరుకున్నారు. మొదట సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునిందర్ ఇంటి వద్ద నుండి డోలు వాయిద్యాలతో పూజ సామాగ్రితో ఆదివాసి నృత్యాలతో, డోలు వాయిద్యాల నడుమ సమ్మక్క గుడి వద్దకు చేరుకున్నారు. పూజా సామగ్రిని శుద్ధి చేసి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పండుగతో మేడారం మినీ జాతర (మండే మెలిగే పండుగ) ప్రారంభమైంది. వచ్చేనెల ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు నాలుగు రోజులపాటు మేడారం మినీ జాతర జరగనుంది. గుడి మెలిగే పండుగ జాతర వారం ముందు, నేడు (గురువారం) మండే మెలిగే పండుగ నిర్వహిస్తారు. గుడి మెలిగే పండుగ, మండే మెలిగే పండుగలు వనదేవతల వారంగా భావించే బుధవారం ఈ పండుగను నిర్వహిస్తారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు సతీమణి సిద్దబోయిన భారతక్క, సమ్మక్క ప్రధాన పూజారి కొక్కర కృష్ణయ్య సతీమణి వినోద, సునిత ఆధ్వర్యంలో మహిళలు ఆలయానికి చేరుకుని ఆలయాల చుట్టూ ముగ్గులు వేసి, పసుపు కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మేడారంలో సమ్మక్క పూజారులు, కన్నెపల్లిలో సారలమ్మ పూజారులు పండుగను ఘనంగా నిర్వహిస్తారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు సిద్దబోయిన మునిందర్, సిద్దబోయిన లక్ష్మణ్ రావు, కొక్కెర కష్ణయ్య, సిద్దబోయిన మహేష్, మల్లెల ముత్తయ్య, ధూప దీప నైవేద్య పూజారి దోబే నాగేశ్వరరావు, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక కిరణ్ ఉదయాన్నే ఆలయానికి చేరుకుని ఆలయాన్ని శుద్ధి చేసి పూజలు చేస్తారు.

రెండో విడత దళితబంధు వెంటనే విడుదల చేయాలి

- కేవీపీఎస్ రాష్ట సహాయ కార్యదర్శి సంపత్
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి



రెండవ విడత దళితబంధు వెంటనే విడుదల చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సంపత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో దళితులు నేటికీ అనేక వివక్షలను ఎదుర్కొంటూ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 18 శాతంగా ఉన్న దళితులకు కేవలం రెండు శాతం మాత్రమే భూమి కలిగి ఉన్నారని తెలిపారు. కొద్దిమంది చేతుల్లో భూమి కేంద్రీకతమై ఉందని, భూమి లేకపోవడంతో దళితులు వ్యవసాయ కూలీలుగా, కార్మికులుగా,పారిశుధ్య పని వారిగా. అసంఘటిత రంగ కార్మికులుగా, డ్రైవర్లుగా, 4వ తరగతి ఉద్యోగులుగా జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పారదర్శకంగా అమలు జరగడం లేదని ఆరోపించారు. జిల్లాలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని, దళితబంధు కోసం కేటాయించిన 17.700 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు కేటాయింపులో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా ప్రభుత్వ అధికారుల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 1500 చొప్పున దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ లు మాట్లా డుతూ... మున్సిపల్ పరిధి అన్ని వార్డుల్లో మండల కేంద్రాల్లో గ్రామస్థాయిలో సర్వేలు చేసి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. అధికారులు వాటిని పరిశీలించి దళిత బంధు అమలు చేయాలన్నారు. వెంటనే రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఓదెలు, రాజేందర్, శ్రీధర్, రాజశేఖర్, మొగిలి, సంధ్య, రాజేశ్వరి ,లక్ష్మి నాయకులు రమేష్, రేణుకుంట్ల చందర్, శ్రీను, రాజన్న, మల్లేష్ , కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి పంచాయతీ ఫ్రూట్ ఫారం గ్రామంలో సమ్మక్క సారలమ్మల జాతర బుధవారం లాంచనంగా ప్రధాన పూజారి సర్పంచ్ వీసం సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారి సమ్మయ్య మాట్లాడుతూ పుట్టమన్నుతో అలికి ముగ్గులు వేసి మహిళలు లాంఛనంగా జాతరను ప్రారంభించారని అన్నారు. నేడు(గురువారం) వెదురు కంకను పూజలతో ప్రతిష్ఠించి సాయంత్రం సమ్మక్క తల్లిని తీసుకురావడం జరుగుతుందన్నారు. శుక్రవారం ప్రజలు మొక్కులు చెల్లించడంతో జాతరను పూర్తిస్థాయిలో నిర్వహిస్తామన్నారు.

వ్యవసాయ సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-వాజేడు


సీఆర్‌పీఎఫ్ 2/ఐసి బెటాలియన్ ఆధ్వర్యంలో బుధవారం పేరూరు పోలిస్ క్యాంప్‌లో సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించా రు. వ్యవసాయ రైతులకు ఎరువుల బస్తాలు, పనిముట్లు, పార ,పలుగు, కొడవాళ్ళు, తదితర వ్యవసాయ సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్‌ఐ హరీష్, సీఆర్పీఎఫ్ 2/ఐసి శాంతాదేవి, జీ/39 ఏసి అనీష్ కుమార్, సీఐ శంకర్ పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



గురువారం 26.01.2023



పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు, స్కాలర్షిప్ పెంచాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన సమావేశానికి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దయ్యంవినోద్ తో కలిసి పోలం రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజన ఆశ్రమ హాస్టల్స్‌కు సంబంధించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. కళాశాల వసతి గృహ విద్యార్థులకు 8 నెలలుగా మెస్ బిల్లులు ఇవ్వకుండా ఉంటే విద్యార్థులు ఏమి తినాలని ఆవేదన వ్యక్తంచేశారు. విద్య పట్ల,విద్యార్థుల సమస్యలు పరిష్కరించే చిత్తశుద్ధి ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడెండ్ల శ్రీను, పిట్టలరమేష్, రాజు, రాజా శేఖర్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కేజీవీల్స్ ట్రాక్టర్ బోల్తా..

- యువకుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

ప్రమాదవశాత్తు కేజీ వీల్స్ ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని బాలన్నగూడెం గ్రామపంచాయతీ నరేంద్రరావుపేటలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై తాహిర్ బాబా తెలిపిన వివరాల ప్రకారం.. నరేంద్రరావుపేటకు చెందిన కోడెం సత్యనారాయణ(22) పూరెడుపల్లి శివారులోని ఆయన స్వంత భూమిలో వరి నాటు కోసం దమ్ము చేయడానికి స్వంత ట్రాక్టర్ తీసుకెళ్తుండగా గాంధీనగర్ శివారు మూల మలుపులోని గూడూరు సత్యం వరి పొలం సమీపంలో మోరీకి ఢీకొట్టి ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ఘటనలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ఓడబలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాల్‌లో బుధవారం తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఆధ్వర్యంలో ఓడబలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చింతూరు వెంకటరావు ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామయ్య, మాజీ అధ్యక్షులు చింతూరు గాంధీ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గార ఆనంద్ డెనార్ధన్, రాష్ట్ర యువ నాయకులు బొల్లె భాస్కర్, డర్ర దామోదర్, కర్ల శ్రీను, సాంబశివరావు, సునీల్ ,కన్నయ్య, నాగార్జున ,తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ లారీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి సింగరేణిలో కాకతీయ లారీ అసోసియేషన్ క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గండ్రాత్ సురేందర్, ఉపాధ్యక్షుడు కొవ్వూరి మహేందర్, ప్రధాన కార్యదర్శి, పుల్లూరి చలపతిరావు, కోశాధికారి జెట్టి నవీన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లారీ ఓనర్ అసోసియేషన్‌కు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఉప ప్రధాన కార్యదర్శి బొల్లా సతీష్, తదితరులు పాల్గొన్నారు

దుర్భాషలాడుతున్నాడని ప్రాధానోపాధ్యాయుడిపై ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ప్రధానోపాధ్యాయుడు అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నాడంటూ ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మండలంలోని కొయ్యుర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు పంథకాని సంపత్ కథనం ప్రకారం కొయ్యుర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లౌడ్య రమేష్ తనను, తన భార్య పంథకాని చంద్రకళ విద్య కమిటీ చైర్మన్ అని చూడకుండా దుర్భాషలాడాడని కొయ్యుర్ పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనంతరం కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తన గోడు వెల్లబోసుకున్నాడు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యుత్, భవనం కలర్లు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. భవనానికి కలర్ వేసిన పాత బ్రష్‌లు తీసుకరావలంటూ ప్రధానోపాధ్యాయుడు దుర్భాషలాడాడని ఆరోపించారు. తమకు న్యాయం చేసి, ప్రధానో పాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

క్రీడా సామగ్రి, దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని స్కూల్ కాంప్లెక్స్ పరిధి ఆరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి సహకారంతో గణతంత్ర దినోత్సవం కానుకలుగా క్రీడా వస్తువులు దుస్తువులు బుధవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు,పేద విద్యార్థులకు సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని అన్నారు. సర్పంచ్ శ్రీపతిబాపు, ఎంపీపీ బి రాణి బాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ప్రధానోపాధ్యాయులు అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా గట్టమ్మ ఎదురుపిల్ల పండగ



నవతెలంగాణ - ములుగు

ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో బుధవారం గట్టమ్మ ఎదురుపిల్ల పండగ ఆదివాసి నాయకపోడ్ ఆచార సంస్కృతి,సంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి నాయక పోడు గట్టమ్మ పూజారులుగా తాతల తరాల నుండి నేటి వరకు పూజలు నిర్వహిస్తూ నిత్యం అమ్మవారి సేవ సన్నిధిలో సేవ చేస్తున్నామని అన్నారు. గట్టమ్మ దేవాలయం పై ఆధారపడి ఆదివాసి నాయకపోడు పూజారులు 100 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. ఆదివాసి నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాలను, హక్కులను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని అన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడితే ఆ పోరాటాన్ని కాలరాసే విధంగా చేస్తున్నదని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసీ నాయకుడు గట్టమ్మ పూజారులపై కొంతమంది రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి చేయించి ఆదివాసీ నాయకపోడ్ పూజారులకు రావాలసిన హక్కులను రాకుండా చేస్తుందని అన్నారు. రాబోయే రోజులలో జిల్లా ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వానికి సరైన బుద్ధి చెబుతామని అన్నారు. దాదాపుగా 500 మంది నాయకపోడ్‌లు ఈ పండుగలో పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారని అన్నారు. ఘట్టమ్మ ఆలయ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక్‌పోడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త లక్ష్మయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భీరవ్, పోడు దెబ్బ జాతీయ నాయకులు తప్ప సుధాకర్, ఆదివాసి నాయక పోడు రాష్ట్ర మహిళా కార్యదర్శి గంట భాగ్యలక్ష్మి, గట్టమ్మ ప్ర ధాన పూజలు అరిగెల సమ్మయ్య, కొత్త రాజేష్, కొత్త రాజకుమార్, నరేష్, ప్రశాంత్, సాంబయ్య ఆకుల రఘు, కొత్త రవి, అర్జయ్య, నీలయ్య చంద్రయ్య, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివిన వారే జీవితంలో స్థిరపడతారు

- ప్రజాసేవకులు, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్‌సింగ్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏకాగ్రతతో కష్టపడి చదివిన వారే జీవితంలో స్థిరపడతారని ప్రజా సేవకులు, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్‌సింగ్ అన్నారు. బుధవారం ములుగు నియోజకవర్గంలో రెండో విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల మోడల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. చల్వాయిఉన్నత పాఠశాల, గోవిందరావుపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చల్వాయి మోడల్ పాఠశాలలో జరిగిన సమావేశంలో భూక్య దేవ్‌సింగ్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడారు. గత సంవత్సరం 100 శాతం రిజల్ట్ రావడంలో ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ సంవత్సరం 10వ విద్యార్థులు 10/10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయ బృందం కృషి చేస్తోందన్నారు. సమాజంలో పేదరికాన్ని, వరకట్న నిషేధాన్ని, అత్యాచారాలను, అవమానాలను రూపుమాపాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. స్టడీ మెటీరియల్స్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవ్‌సింగ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిజాముద్దీన్, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ రేండ్ల సంతోష్, నాగన్న, హిస్టారికల్ తెలంగాణ ఎడిటర్ పి నగేష్, శ్రీనివాస్, రమణ మూర్తి, వెంకటలక్ష్మి పోరిక రాహుల్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓసి-త్రీ ప్రాజెక్టులో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- వైఎస్ఆర్‌టీపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్



నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసీ-త్రీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని వైఎస్ఆర్‌టీపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. ఓసి-త్రీ ప్రాజెక్టు కోసం అనేకమంది రైతుల భూములను సింగరేణికి అప్పగిస్తే ఇప్పటి వరకు స్థానికులకు ఉద్యోగం ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. ఏండ్లు గడుస్తున్నా రైతులను వారి పిల్లలకు అన్ని రకాల విద్యా అర్హతలు ఉన్నా కూడా ఉద్యోగ అవకాశం ఇవ్వడం లేదన్నారు. మండలంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందన్నారు. ఓసి త్రీ లో బాంబు బ్లాస్టింగ్ వల్ల అనేక ఇండ్లు ధ్వంసం అవుతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ చేపట్టడం లేదన్నారు. సీఎస్ఆర్ నిధులు మండలంలో ఖర్చు పెట్టడం లేదన్నారు. ఓసిత్రి ప్రాజెక్టు పేరుతో తక్కువ జీతానికి ఇతర ప్రాంతాల నుండి కార్మికులను వలసవాదులను తీసుకొని ఓసి లో పనులు జరిపించడం, బొగ్గు ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం చెప్పులు అరిగేటట్లు తిరిగిన అధికారులు పట్టించుకుంటలేదన్నారు. వారి భూములు వారికివ్వాలని, లేదంటే స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ నుండి పూర్తి నష్టపరిహారం చెల్లించలేదని , మళ్లీ ఓసి-2 ఓసి-3 భూములపై సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఘనపురం నుండి ధర్మ రావుపేట వెళ్లే రహదారిపై మొరంచ వాగుపై నిర్మించిన వంతెన ఇరువైపులా ఇప్పటి వరకు రోడ్డు సౌకర్యం లేదన్నారు. గణపురం మండలం ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. జిల్లా నాయకులు సొక్కమ్ సదయ్య ముదిరాజ్ జిల్లా యూత్ అధ్యక్షుడు దొండపాటి మధుకర్‌రెడ్డి, నాయకులు పెంట సంతోష్, శ్రీనివాస్, శ్రావణ్, రెబ్బ శ్రావణ్, చందు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్పీ ఎదుట మావోయిస్టు దళ సభ్యుడు లొంగుబాటు



నవతెలంగాణ-ములుగు

మావోయిస్టు దళ సభ్యుడు మడకం భీమ అలియాస్ రాకేష్ అలియాస్ దస (25) అనే దళ సభ్యుడు లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా రాయబందం శివారు గ్రామం కోమటపల్లి, ఉసూరుతహసిల్ చెందిన మడకం భీమ చిన్నప్పటి నుండి మావోయిస్ట్ పార్టీకి సంబందించిన సంఘాలలో, మిలీషియాలో పని చేసుకుంటూ 2012లో పామేడు ఎల్ఓఎస్ కమాండరైన అఖిల ప్రేరణతో మావోయిస్ట్ పార్టీలో చేరాడు. కొంతకాలం పామేడు ఎల్ఓఎస్‌లో పనిచేసిన అనంతరం బెటాలియన్ నెంబర్-1 (హిడుమా బెటాలియన్) లోచేరి 2012 నుండి 2017 వరకు పని చేసాడు. ఈ క్రమంలో కసలపాడు ఎదురు కాల్పులు జరిగాయి. అనంతరం మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక పార్టీ నుండి బయటకు వచ్చే సమయంలో పార్టీ వాళ్ళు వత్తిడి చేయడంతో అతని స్వగ్రామం కోమటిపల్లిలోనే ఉంటూ వారి కోసం కొంత కాలం పాటు పని చేసాడు. చివరికి పార్టీ నుండి బయటికి వచ్చి లొంగి పోయాడు. లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాసం కింద కొంత ఆర్థిక సాయం ఎస్పీ అందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ గౌస్ ఆలం ఏఎస్పి సుధీర్ ఆర్ కేకన్, పస్రా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన లక్ష్యంగా పనిచేయాలి

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

అందరూ ఐకమత్యంగా ఇండ్లు, ఇళ్ల స్థలాల పట్టాల సాధనే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన గుడిసె వాసులతో జరిగిన సమావేశంలో అనంతరెడ్డి మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇల్లు ఇండ్ల స్థలాల కోసం పేద ప్రజానీకం ఎదురు చూస్తున్నారని అన్నారు. వారి కల సాకారమయ్యే తరుణం ఆసన్నమైందని అన్నారు. స్థలాల సాధనలో ఎలాంటి ఆటుపోట్లు ఎదురైనా ఎదురొడ్డి పోరాట మార్గంలో ముందుకు సాగాలన్నారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని బినామీలను అడ్డం పెట్టుకొని కాజేసే యత్నంను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, గ్రామ కమిటీ నాయకులు, గుడిసె వాసులు పాల్గొన్నారు.

'అవగాహనా సదస్సులు దోహదపడతాయి'



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

భారత ప్రభుత్వం స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో పసుపు, మిర్చి పంటలో నాణ్యమైన దిగుబడులు సాధించడం కోసం ఏర్పాటు చేసిన రైతు అవగాహనా సదస్సులు ఎంతగానో దోహదపడతాయని వరంగల్ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ విశిష్ట, శాస్త్రవేత్త అనిల్ అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం రైతు వేదికలో పసుపు, మిర్చి పంటలో నాణ్యమైన దిగుబడులు సాధించడం కోసం ఏర్పాటు చేసిన రైతు అవగాహన సద స్సులో వారు మాట్లాడారు. పసుపు, మిర్చిలో అధిక రసాయనాలు వాడడం వల్ల తక్కువ నాణ్యత ప్రమాణాలు గల దిగుబడులు వస్తున్నాయన్నారు. ఎరు వులు పురుగుమందులు వాడినప్పటికీ నియంత్రించిన మోతాదులో ఉపయోగించడం వల్ల పంట నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడవచ్చని సూచించారు. దుంపలను కొమ్ములను ట్రైకా డర్మా విండితో, సూడామోనస్ తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువులను వాడాలని మల్చింగ్ పద్ధతి ద్వారా కలుపు మొక్కల నివారణతో పాటు ఎరువులు వృధా కాకుండా పంట నాణ్యత లోపించకుండా ఉంటుందన్నారు. మిరపలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం వల్ల పురుగుల ఉధృతిని తగ్గిం చుకోవచ్చన్నారు. పసుపు, మిరపలో నేల సార పరీక్ష చేయించిన తర్వాతనే ఎరువులు తగిన మోతాదులో వేయాలన్నారు. పసుపులో విత్తన ఎంపిక, నిల్వ, విత్తన శుద్ధి, ఆరబెట్టడం,పాలిషింగ్, ప్రమాణాలుగా పరిగణించబడతాయన్నారు. మిర్చిలో అఫ్లో టాక్సిన్ మోతాదుకు మించినట్లయితే ఎగు మతికి పనికి రాకుండా అవుతుందన్నారు. రైతుల పంటలను పరిశీలించి నాణ్యతకు సంబంధించిన పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి యార సుజాత సంజీవరెడ్డి,జెడ్పిటిసి జోరుక సదయ్య, స్థానిక సర్పంచ్ బలుగూరి తిరుపతి రావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి,ఏఈఓ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఏఎమ్మార్ కార్మికులకు పదోన్నతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓసీపీ బ్లాక్-1లో విధులు నిర్వహిస్తున్న అర్హులైన 69 మంది కార్మికులకు పదోన్నతులు లభించినట్లు మైన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కాపురం మైన్ క్యాంపు కార్యాలయంలో పదోన్నతులు పొందిన కార్మికులకు బుధవారం పదోన్నతి పత్రాలను సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమొగిలితో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పదోన్నతులు పొందిన కార్మికులు మునుముందు క్రమశిక్షణతో పనిచేస్తూ బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. ఇతర కార్మికులు కూడా క్రమశిక్షణతో పని చేస్తూ పదోన్నతులకు అర్హులు కావాలని ఆకాంక్షించారు. అన్ స్కిల్ గ్రేడు నుంచి సెమి స్కిల్ గ్రేడుకు 55 మంది,సెమి స్కిల్ గ్రేడు నుంచి స్కిల్ గ్రేడ్‌కు 14 మంది ఉద్యోగులు పదోన్నతులు పొందినట్లు చెప్పారు. కార్యక్రమంలో మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, డీజీఎం హెచ్ఆర్ రవికుమార్, సీపీఆర్ఓ మల్లేష్ పాల్గొన్నారు.



చిన్నతూండ్లలో గ్రామసభ....

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామపంచాయతీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామసభను పంచాయతీ కార్యదర్శి సమ్మరాజు, సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక, 2023-24లో గ్రామపంచాయతీకి కేటాయించిన బడ్జెట్ పై సభలో చర్చించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు, క్యాపిటల్ వర్క్స్, పారిశుధ్య పనులకు, తాగునీటి నిర్వహణ పనులకు, ఇతర గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు వాటి ప్రాధాన్యత క్రమంలో బడ్జెట్ కేటాయిస్తూ ప్రణాళిక తయారు చేశారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించి, 100 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డుల లబ్ధిదారుల ఈకెవైసి పూర్తి చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బబ్బిలి సురేష్, వార్డ్ సభ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాది హామీ, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్

ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సభా అధ్యక్షులు దొడ్ల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం అసోసియేషన్ మహదేవ్ పూర్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు చాగర్తి లక్ష్మి నారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సింగిరెడ్డి రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కలవచర్ల రమేష్, కోశాధికారిగా కీర్తి శంకర్, ఉపాధ్యక్షులుగా గోరె శంకర్, గౌరవ అధ్యక్షులుగా అయుబోదీన్ సహాయక కార్యదర్శిగా వేములపల్లి రణదీర్, ప్రచార కార్యదర్శిగా రాజును ఎన్నుకున్నారు. శ్రీకాంత్ యాదవ్, కేశవచారి, సందీప్, శ్రీధర్రావు తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగుతో దృష్టి లోపాలు దూరం చేసుకోవాలి : ములుగు జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాల ద్వారా ప్రజలు వారి దృష్టి లోపాలను దూరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరం ద్వారా కలెక్టరేట్‌లోని ఉద్యోగస్తులందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలని, దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన వారికి వెంటనే శిబిరంలోనే రీడింగ్ కళ్లద్దాలను అందజేయాలని సూచించారు. దృష్టిలోపం అధికంగా ఉన్నవారి కోసం ప్రిస్క్రైబ్డ్ కళ్లాద్దాలను శిబిరం నుండె ఆర్డర్ చేసి అందజేసేలా చూడాలని అన్నారు. డీఎంహెచ్ఓ అప్పయ్య స్వయంగా కంటి వెలుగు శిబిరానికి హాజరై వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ములుగు జిల్లా కంటి వెలుగు నోడల్ ఆఫీసర్ డాక్టర్ పవన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయభాస్కర్, సూపర్ ఇంటెండెంట్ విశ్వప్రసాద్, తాహసిల్దార్ ఎం శ్రీనివాస్,వైద్య సిబ్బంది రాజన్న ఆప్తాల్మిక్ ఆఫీసర్, హెచ్ఇ భాస్కర్ ,ఏఎన్ఎమ్స్ ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-మంగపేట

2022 డిసెంబర్ 14 నుండి మండలంలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సుల పురోగతి, కార్యాలయం నుండి ప్రజలకు అందుతున్న వివిధ రెవెన్యూ సేవలపై జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) వైవి గణేష్ అధికారులతో బుధవారం సమీక్షించారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలలోని రెవెన్యూ గ్రామాల ప్రజల నుండి అందిన విజ్ఞప్తులు, మీసేవల్లో నిక్షిప్తం చేసిన ధరఖాస్తులను పరిశీలించి తహసీల్దార్ ఇతర అధికారుల నుండి వివరణలు తీసుకున్నారు. నిరంతరం కొనసాగనున్న రెవెన్యూ సదస్సుల్లో రైతులు, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని, కస్తూరిబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ జె మల్లేశ్వరరావు, ఆర్ఐ కుమారస్వామి, వైద్యాధికారులు నరేష్, స్వప్నిత, నాగ అన్వేష్, సంధ్య, ఆప్టోమెట్రిక్ ఆఫీసర్ సుష్మ హెల్త్ సూపర్వైజర్ గంగ, ఏఎన్ఎం జమున, ఆశలు పాల్గొన్నారు.



గైడ్స్ పాత్ర మరువలేనిది : తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

శిల్పకళకు పుట్టినిల్లు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయం గొప్పతనం కండ్లకు కట్టినట్లు వివరించి, దేవాలయం విశిష్టతను ఖండాంతరాలకు చేరేలా చేసిన గైడ్స్ పాత్ర మరువలేనిదని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం రామప్ప దేవాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా సందర్శించారు. దేవాలయంలో గైడ్లుగా పనిచేస్తున్న గోరంట్ల విజయ్ కుమార్, తాడబోయిన వెంకటేష్ లను శాలువాతో సన్మానించారు. రామప్ప శిల్పకళా ప్రాముఖ్యతను గైడ్స్ తస్లీమాకు వివరించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ దేశంలో పర్యాటక రంగం అభివృద్ధిలో గైడ్స్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందించే గౌరవ వేతనంతో పని చేస్తూ దేవాలయాల ప్రాముఖ్యతను తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో వారి దైన శైలిలో వివరిస్తూ పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని అభినందించారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడంలో గైడ్స్ కృషి పనితీరు అద్భుతమని కొనియాడారు. కాగా తమను గుర్తించి సన్మానం చేసిన తస్లీమాకు గైడ్స్ కృతజ్ఞతలు తెలిపారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వ్యక్తులుగా కలిసి పనిచేశాం : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామంలోని వ్యక్తులుగా అంద రం కలిసి పనిచేస్తున్నామని సర్పంచ్ శ్రీపతి బాబు అన్నారు. మహాదేవ పూర్ మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం సర్పంచ్‌గా శ్రీపతిబాపు, పాలకవర్గం ఎన్నికై నాలుగు వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌ను సర్పంచ్ శ్రీపతిబాపు పాలకవర్గంతో కలిసి కట్ చేశారు. అనంతరం కంటి వెలుగు శిబిరంలో గ్రామస్థులకు పండ్లు పంపిణీ చేశారు. నాలుగేండ్లుగా ప్రతి ని ముషం గ్రామాభివృద్ధి కోసమే పాటు పడుతున్నామని సర్పంచ్ అన్నారు. సేవే లక్ష్యంగా, నిరంతరం గ్రామ మార్పు కోసమే శ్రమిస్తూనే ఉన్నామన్నారు. ఫిబ్రవరి లో ఓ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మన ఇల్లు-వాకిలి-వాడ పరిశుభ్రత గురించి అవగాహన కోసమే కార క్రమం చేపడుతున్నామని అన్నారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన 15 గ్రామాలను ప్రొజెక్టర్ పై చూపిస్తూ ఆదర్శ గ్రామం కోసం ఏం చేస్తే బాగుంటుందో అందరం కలిసి నిర్ణయం తీసుకుందామని అన్నారు. పారిశుధ్యం పై నిరంతరం కషి చేస్తున్న ప్రజల్లో అనుకున్నంత మార్పు రాలేదని, చెత్త.. సమస్యగా ఉందని అన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందిన గంగదేవిపల్లి గ్రామాన్ని గ్రామస్థులతో కలిసి సందర్శించి,గ్రామంలో కొంత మార్పు తీసుకవచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు మెరుగు స్వప్న, ఉస్మాన్ ఖాన్, పోత రామకృష్ణ, సలెహా బేగం,కడార్ల శంకర్, పారిశుధ్య స్థాయి సంఘం చైర్మెన్ లింగాల రామయ్య, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు నర్సెన కష్ణమూర్తి,జమున, మెరుగు వెంకటయ్య,మాజీ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్లు గుడాల కష్ణమూర్తి,పోత వెంకటస్వామి, నాయకులు గీత, స్వప్న, పద్మ, బాపురావు, ప్రభాకర్, దేవేందర్, మెరుగు లక్ష్మణ్, శేఖర్, సతీష్, సాజీద్ అలీ, రవీందర్, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక వ్యవస్థకు మార్గంచూపే దివిటీలు

• కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి • మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి ఎర్రబెల్లి





నవతెలంగాణ-రాయపర్తి

మహిళలు ఆర్థిక వ్యవస్థకు మార్గం చూపే దివిటీలుగా ఎదగడం సంతోషకరమని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలనసంస్థ, శ్రీనిధి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గోపితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటగా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పాలకుర్తి నియోజకవర్గంలో ప్రారంభించినట్లు తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా మూడు వేల మందికి కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నట్లు తెలుపుతూ రాయపర్తి మండలంలో 600 నుండి 800 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. 45 రోజుల పాటు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత స్కూల్ దుస్తులు వంటి తదితర కాంట్రాక్టులను వీరికే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .గతంలో మహిళలు వంటఇంటికి పరిమితమైపోయారని మహానుభావుడు ఎన్టీఆర్ డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసివారికి స్వేచ్ఛనిచ్చారని కొనియాడారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలను కల్పిస్తూ వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాలనుఆదుకోవడంతోపాటు బాల్య వివాహాలను నిర్మూలించడం వంటి మహోన్నత మైన కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి కెసిఆర్ అని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం ప్రసూతి ఆస్పత్రులు కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఉపోద్ఘాటించారు. గతంలో మహిళలు త్రాగునీరు కోసం బిందెలతో రోడ్లెక్కే వారని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంతో గోదావరి జలాలు ఇంటింటికి వస్తున్నాయని వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థిక సాధికారతకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. గతంలో ఎన్నికల నామినేషన్ కు మహిళలు తలా ఒక్క రూపాయి చందాగా ఇచ్చారని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాలకు రైస్ మిల్లు, పెట్రోల్ బంకు, ఫంక్షన్‌హాల్ నిర్మాణాలను అతి త్వరలో మొదలు పెడతానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో డ్వాక్రా సంఘం మహిళలు వంట సామాగ్రి తయారీ కూడా మొదలు పెట్టాలన్నారు. తదుపరి సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు శ్రీనిధి రుణాలు అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. మహిళలు తమ ఇండ్లపై సౌర విద్యుత్తును తయారుచేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వకాడే, రాణి రుద్రమదేవి జిల్లా సమైక్య, స్వర్ణ భారతి మండల సమైక్య అధ్యక్షురాలు అమరావతి, డిఆర్డిఏపిడి సంపత్ రావు, ఎంపీపీజినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచ్ గారెనర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఏపీఎం అశోక్, ఎంపిఓ తుల రాంమ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలను ప్రభుత్వం ఆదుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పశు మిత్రాన్ని గుర్తించి శిక్షణ నిర్వహించి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వారికి ఉద్యోగ భద్రత లేకుండా గాలికి వదిలేసారని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. బుధవారం నెక్కొండ తాసిల్దార్ కు మెమొరండం అందిస్తూ ఎలాంటి పారితోషికం లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో నిస్వార్థంగా పశువులకు సేవలందిస్తున్న పశు మిత్రాలకు గుర్తింపునిచ్చి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం దిగివచ్చి పసుమిత్రాలను గుర్తించి జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.26వేలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశుమిత్రాలు శారద, చిన్ని, అనిత, యాకలక్ష్మి, సరోజ, రమ, రాజమణి, రజిత, లావణ్య, సునీత, రైతు సంఘం మండల కార్యదర్శి లింగాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వకృషి నూతన భవనం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-సంగెం

మొండ్రాయి గ్రామంలో స్వకృషి భారతీయ పురుషుల పొదుపు సంఘం నూతన భవనాన్ని సహా వికాస అధ్యక్షురాలు కాసర్ల జయప్రద ప్రారంభించారు. అనంత రం సంఘం అధ్యక్షుడు నాగబెల్లి మురళి మాట్లాడుతూ నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని, ఈ పొదుపు సంఘంలో 696 మంది సభ్యులు, రూ.1.10 కోట్లతో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎర్రబెల్లి రేవతి, డి ఓ సుమలత, ది ఏ మంజుల, సమితి అధ్యక్షులు కష్ణ నిరంజన్, సర్పంచ్ గూడ కుమారస్వామి, ఊకల్ సమితి అధ్యక్షులు స్వరూప, వ్యవస్థాపకులు పెండ్లి రాములు, సంఘం పాలక వర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-ఐనవోలు

మండలం పెరుమాండ్ల గూడెంలో 24 మంది సభ్యులతో ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులను బుధవారం జీఎంపీస్ మండల అధ్యక్షులు పిడుగు దయాకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోలా రాజు, ఉపాధ్యక్షునిగా పులిగిల్ల కుమార్, కార్యదర్శిగా జిల్లామారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కలెక్టరేట్‌లో కంటి వెలుగు శిబిరం



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్నిపురస్కరించుకొని బుధవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల ఆరోగ్య కేంద్రం కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నమవనేని జగన్ మోహన్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఈ శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, రాజేష్‌కుమార్, తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు హసన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చౌటుపర్తి గ్రామానికి చెందిన గూడెం వంశీకృష్ణ కుమార్తె కొద్ది రోజులుగా హాస్టల్‌లో చదువుతుంది. సెలవులకు ఇంటికి వచ్చిన ఆమెను హాస్టల్‌కి వెళ్ళాలని తల్లితండ్రులు మందలించగ మనస్థాపంతో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయలుదేరి వెళ్లగా ఇట్టి విషయాన్ని పరకాల పోలీసువారికి సమాచారం అందించగా పోలీసు వారు వెంటనే అమ్మాయి ఆచూకీ వెతకడం ప్రారంభించి అమ్మాయి బస్సులో హనుమకొండ వైపు వెళుతుందని తెలుసుకొని బస్సును వెంబడించిగుడేప్పాడు వద్ద బస్సును ఆపి అమ్మాయిని గుర్తించి పరకాల పోలీస్‌స్టేషన్‌కు తీసుకొని వచ్చి అమ్మాయికి, తల్లిదండ్రు లకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆ అమ్మాయిని పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అమ్మాయి తల్లిదండ్రులు సిఐ కిషన్, ఎస్సై ప్రశాంత్ బాబు, పోలీస్ ఇబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆసరా పింఛన్లను వెంటనే పంపిణీ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వద్దులకు, వికలాంగులకు, వితంతువులకు అందజేస్తున్న ఆసరా పింఛన్లను ప్రతి నెల మొదటి వారంలోనే లబ్ధిదారులకు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చిలకల కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతినెల ఆసరా పింఛన్లు చివరి వారంలో అందజేయడంతో వృద్ధులు తీవ్రఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆసరా పింఛన్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతి నెల మొదటి వారంలో అందజేసి ఆసరా పింఛన్ లబ్ధిదారుల కష్టాలు తొలగించాలని ఆయన కోరారు.

విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన యువరైతు బండి ప్రవీణ్ (25) విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సక్కపల్లికి చెందిన బండి రవి రేణుక దంపతుల కుమారుడు బండి ప్రవీణ్ వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి మిర్చి తోటకు నీళ్లు పారిస్తుండగా విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కావడంతో నీటితోషాక్‌రావడంతో ప్రవీణ్ తోటలో పడిపోయాడు. స్థానికులు గమనించి విద్యుత్ తొలగించి చూసేసరికి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో మృతి చెందిన ప్రవీణ్‌ను చూసి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు పరకాల పోలీసులు పంచనామా చేసి పోస్టుమార్టం కు తరలించారు.

కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి



నవతెలంగాణ-నర్సంపేట

కళాశాల హాస్టళ్లకు సొంతభవనాలను నిర్మించాలని ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎస్‌ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లాఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రశాంత్ మాట్లాడారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఎనిమిదేండ్లలో ప్రభుత్వం కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అద్దె భవనంలో మౌళిక వసతులు కొరవడి విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పాలౌతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే అద్దెభవనాలను నిర్మించి విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పిం చాలన్నారు. లేకపోతే ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, నా యకులు యాదగిరి, గణేష్, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరురి కుమార్



నవతెలంగాణ-వరంగల్

దళిత బంధు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కేవిపి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరురి కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం జాయింట్ కలెక్టర్ వత్సవ్ కి వినతిపత్రం అందజేశారు.దళిత బంధు కోసం 2022-23 సంవత్సరానికిగాను బడ్జె ట్లో కేటాయించిన రూ.17,700కోట్ల తక్షణమే విడుదల చేయాలని ప్రతి నియోజకవర్గానికి,1500 మందికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. వరంగల్ జిల్లా పలు ప్రాంతాల నుండి దళిత బంధు దరఖాస్తు దారులు, కేవీపీఎస్ జిల్లా కమిటీ వివిధ మండలాల కార్యకర్తలు హాజరై కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నినాదాలు చేసారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కెవిపిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధుకు కేటాయించిన నిధులు రూ. 17700 కోట్లు, విడుదల చేయాలని, అర్హులైన ప్రతి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతతో దళిత బంధు ఇవ్వాలని, దళిత బంధు కోసం,రాజకీయ ప్రమే యం లేకుండా పారదర్శకంగా ఎంపికలు చేయా లని, దళితబంధు కోసం సెలక్షన్ని కలెక్టర్, సంబంధిత అధికారులు చేత గ్రామవార్డు సభలు జరిపి ఎంపికలు చేయాలని, జరుగుతున్న అవి నీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

గత బడ్జెట్లో కేటాయించిన నిధులు కేటాయించిన నిధులు తిరిగి వచ్చే బడ్జెట్ నాటికి కూడా నిధులు విడుదల చేయకపోవడం దళితుల పట్ల ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతున్నదని విమ ర్శించారు. తక్షణమేబడ్జెట్లో నిధులను కేటాయించి నిరుపేదలకు దలిత బంధు ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లాసహాయ కార్యదర్శి ఆవుల ఉదయ్, జిల్లా కమిటీ సభ్యులు రామంచ రా జు, అంబాల రవి, మేకల లింగయ్య, ఇమ్మడి శ్రీనివా స్, ప్రవీణ్, హరినాథ్, మైదం సంజీవ, ఎలీషా, జన్ను కిరణ్, సతీష్, సంజీవ, దాసు, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీని సందర్శించిన న్యాయమూర్తి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి జె. ఉపేందర్ రావు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీని బుధవారం సందర్శించారు. మొదట జనరిక్ మెడికల్ షాప్ సందర్శించి నాణ్యమైన మందులను అతి తక్కువ ధరలలో అందించడం అభినందనీయమన్నారు. పిదప టైలర్ శిక్షణ కేంద్రంను సందర్శించి బ్లడ్‌సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం తలసీమియా సెంటర్‌ను సందర్శించి పిల్లలతో మాట్లాడి వారికి పండ్లు పంపిణీ చేసి వారికి రూ.10116లు విరాళం అందించారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవ కార్యక్రమాల్లో, రక్తదాన శిబిరాలు నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్‌సొసైటీలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలువడం అభినందనీయమన్నారు. అనంతరం రాష్ట్ర అవార్డు గ్రహీతలకు మెడల్స్, అవార్డ్స్ ప్రదానం చేసినారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ కే.సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర,జిల్లా పాలకవర్గ సభ్యులు ఈవి. శ్రీనివాస రావు, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ టి.విజయలక్ష్మి, పిఓడిటిటి హనుమకొండ డాక్టర్ కె.లలితాదేవి, ఆర్ఎం ఆర్టిడబ్ల్యూజియల్ జె.శ్రీలత, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమకొండ జన్ను కిరణ్‌కుమార్, స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డాక్టర్ నల్ల సురేందర్‌రెడ్డి, ఈఈ జిడబ్ల్యూఎంసి రాజయ్య, బియల్ శ్రీనివాసరావు, వాగ్దేవి కాలేజీ ప్రతినిధులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు, జీవితకాల సభ్యులు కుసుమ శ్యామ్‌సుందర్, గుల్లపెల్లి శివకుమార్, మామిడి సురేష్, ప్రమోద్, నేహాల్, బండి ఈశ్వర్, రామ్ రెడ్డి, గాదె శ్రవణ్ రెడ్డి, కల్లపెల్లి సురేష్, యం.రజినీకాంత్, గిరగోని రవీందర్ గౌడ్ అవార్డ్ గ్రహీతలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహనకల్పించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండలంలోని భీమారం డీవీఆర్ గార్డెన్స్‌లో బుధవారం హసన్‌పర్తి, ఐనవోలు మండలాల అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజా ప్రతిని ధులతో ఎమ్మెల్యే అరూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే అరూరి రమేష్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివద్ధిలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని అలాగే అభివద్ధి పనులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. హన్మకొండ జిల్లా పరిధిలోని హసన్‌పర్తి, ఐనవోలు మండలాలలోని ప్రతీ గ్రామంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివద్ధి విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలనీ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను ఆదర్శ మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కషి చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ జక్కు రమేష్‌గౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలను తీసివేయడం పిరికిపంద చర్య

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు



నవతెలంగాణ-ధర్మసాగర్

నిరుపేద కార్మికులు వేసుకున్న గుడిసెలను తీసివేయడం పిరికిపంద చర్య అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల కార్యదర్శి చిలుక రాఘవులు ఆరోపించారు. మండలంలోని ముప్పారం గ్రామంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.నిరుపేదలు గత కొంతకాలం నుండి గుడిసెలు వేసుకుని వారు జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. మంగళవారం రాత్రి ఈ గుడిసెల పైన కొంతమంది వ్యక్తులు మాస్కులు ధరించి, గుడిసెలను కూల్చి వేయడం హేయమైనా చర్యఅని ఆరోపించారు. ఈ కూల్చివేత అరాచక శక్తుల అండతో జరుగుతుందని స్థానికులు చెబుతున్నారని అన్నారు. ఈ కూల్చివేతను వ్యవసాయ కార్మికసంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని హెచ్చరించారు. ఇకముందు ఎవరైనా ఈ దుశ్చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా క్షమించేదిలేదని, నిరుపేద కార్మికులు వారికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. పేదలకు భూ పట్టాలు ఇచ్చి,ఇల్లు నిర్మించేంతవరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిరుపేదల పక్షాన పోరాడుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో భూ పోరాట కమిటీ అధ్యక్షులు సులుగూరి ప్రమీల, ఉపాధ్యక్షురాలు మోడం రాజేశ్వరి, కార్యదర్శి వల్లేపు రమేష్, కమిటీ సభ్యులు గ్రామంలోని నిరుపేద కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల కక్ష సాధింపుపై బీజేపీ నిరసన



నవతెలంగాణ-పరకాల

పరకాల పురపాలక సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులు కక్ష సాధింపుతో తొలగించడం జరుగుతుందని ఇలా నీచమైన రాజకీయాలు చేయకూడదని పరకాల మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో నాలుగు రోజుల క్రితం ఈటెల రాజేందర్ పర్యటనలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారని సమాచారం తెలుసుకున్న పట్టణ శాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట గంటల తరబడి వినూత్న నిరసనలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధికార పార్టీకి ఒక న్యాయం, బీజేపీ పార్టీకి మరో న్యాయమా అంటూ నెలల తరబడి అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ఫ్లెక్సీలు ఉంటే చూసి చూడనట్లు ఉండడం బిజెపి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నాలుగు రోజులే అవుతున్న మా ఫ్లెక్సీలు తొలగించడం సరైన పద్ధతి కాదు అని అధికారులు సమన్యాయంతో ఉండాలని అన్నారు. పోలీసు యంత్రాంగం, మున్సిపల్ కమిషనర్ శేషు నిరసన కార్యక్రమం వద్దకు చేరుకొని వారిని శాంతింపచేసి ఎవరైనా ఇకనుండి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే అనుమతులు తీసుకోవాలని 26 గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా పట్టణంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు అన్ని తీసివేయాలని ఆదేశించగా మున్సిపల్ సిబ్బంది తీసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాచం గురుప్రసాద్, మేఘనాథ్, జిల్లా నాయకులు, కౌన్సిలర్ జయంతిలాల్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య ,కౌన్సిలర్ పూర్ణాచారి, బిజెపి నాయకులు గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం, రంజిత్, కక్కు రాజు, దుబాసి వెంకటస్వామి, మండల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో మహిళలు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

మహిళలు మగ్గం, హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణతో నైపుణ్యతను సాధించి స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలని వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు అన్నారు. పట్టణంలోని నర్సంపేట, సర్వాపురం ప్రాంతాలలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వరంగల్ సహకారంతో శ్రీధరణి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో మగ్గం, హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. శిక్షణ కేంద్రాన్ని బుధవారం వార్డుకౌన్సిలర్ శీలం రాంబాబు ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి మగ్గం, ఎంబ్రాయిడరీ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కువగా డిమాండ్ ఉందని శిక్షణలో మెలుకువలు నేర్చుకొని నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు హాజరైన మహిళలకు మగ్గం శిక్షణ పరికరాలను కౌన్సిలర్ శీలం రాంబాబుచే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎం సాం ఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ మూషిక రాజ్యలక్ష్మి, చాయ ఎన్‌జీవో అధ్యక్షులు కోట డేవిడ్. టీఎల్ఎఫ్ సెక్రటరీ ఎస్.కే.ఖజాబీ, ఈదునూరి రమేష్, ట్రైనర్ లక్ష్మి, ఆర్‌పీలు మాసు సునీత, ఇళ్లందుల స్రవంతి, 25 మంది మహిళలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పీటీసీ



నవతెలంగాణ-సంగెం

గుంటూరుపల్లిలో ఎన్‌ఆర్ఈజీఎస్ కింద సీసీరోడ్డు పనులను ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడు తూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలానికి రూ.11 కోట్లు మంజూరు చేశారన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడల సిమెంట్లు రోడ్లు మంజూరైనందున మంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి, సర్పంచ్ మోతే రాజేశ్వరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ హరిబాబు, మాజీ సర్పంచ్లు సురేష్, బిక్షపతి, పిఆర్ఏఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి అనిత,కమలాకర్, బాబు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువతి ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్న యువకుడి అరెస్ట్



నవతెలంగాణ-మట్టెవాడ

యువతి ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా పోస్ట్ చేస్తానంటూ బెదిరిస్తున్న యువకుడిని గీసుగొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసారు. ఈ అరెస్టు సంబంధించి ఈస్ట్‌జోన్ డిసిపి వెంకటలక్ష్మి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ కోట మండలం, దూబకుంట గ్రామానికి చెందిన జన్ను విజయకుమార్ (27) గత సంవత్సరకాలంగా అదే గ్రామానికి చెందిన యువతితో నిందితుడు ఫోన్ ద్వారా ఛాటింగ్ చేసేవాడు. ఈ ఛాటింగ్ వ్యవహారం సదరు యువతి అక్క (బాధితురాలు) దృష్టికి రావడంతో నిందితుడిని మందలించింది. దీంతో ఆమెపై కక్షగట్టిన నిందితుడు ఆమె పరువు తీయాలనుకున్నాడు. దీనితో నిందితుడు అశ్లీలరీతిలో మార్ఫింగ్ చేసిన బాధితురాలి ఫోటోలు, అసభ్యకరమైన మెసేజ్లను బాధితురాలి ఫోన్‌కు పంపడంతో పాటు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించేవాడు. దీనితో బాధితురాలు గీసుగొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైంవిభాగం సహకారంతో చేపట్టిన దర్యాప్తులో గీసుగొండ పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరం ప్రవర్తించిన వారిపై ఎలాంటి ఏలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిసిపి హెచ్చరించారు. నిందితుడిని గుర్తించడంతో ప్రతిభ కనబరిచిన గీసుగొండ ఇన్స్పెక్టర్ సట్ల రాజు, సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి, ఎస్ఐ వెంకన్న కానిస్టేబుళ్ళు కిషోర్, సంపత్‌లను ఈస్ట్ జోన్ డిసిపి అభినందించారు.

ఉపాధ్యాయులందరికీ బదిలీ అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయుల బదిలీల్లో అందరికి అవకాశం కల్పించి,దరఖాస్తు చేసుకునే విధంగా పాఠశాలలో కనీసం రెండేళ్లసర్వీస్ ఉండాలనే నిబంధనను సడలించాలని, ఉపాధ్యాయులందరికీ బదిలీకి అవకాశం ఇవ్వాలని వరంగల్ జిల్లా పర్వతగిరి పిఆర్‌టియు మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు భూక్యరాములు, వుగ్గె రమేశ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పి అశోక్ కుమార్,ఎం ఏ గఫార్, ఎస్ వి ఆర్ రాజు, విశ్వనాథం, చంద్రశేఖరం, సుదర్శన్, వంశీమోహన్,కే జి బి వి స్పెషల్ ఆఫీసర్ మాధవి, మోడల్ స్కూల్ ఇంఛార్జి ప్రిన్సిపల్ పి.వి గణేశ్, సురేశ్, ఖలీల్, కిశోర్,కుమార్, డా. కుమార్,రాజు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కషి చేస్తున్నాడని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. దళిత బంధు ద్వారా మంజూరైన యూనిట్‌తో జర్నలిస్టు చిన్న బాబు కాశిబుగ్గ లో ఏర్పాటు చేసుకున్న స్పోర్ట్స్ స్టోర్ ను బుధవారం ఎమ్మెల్యే నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు ఎంతోమంది నిరుపేద దళిత కుటుంబాలు దళిత బంధు ద్వారా ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారన్నారు. దళితులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్, సురేష్ జోషి, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





కస్తూర్బా విద్యార్థులకు ఏకరూప దుస్తుల వితరణ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. తొర్రూరు వాసి, ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కేజీబీవీ విద్యార్థినిలకు విద్యార్థినులకు ఏకరూప దుస్తులను బుధవారం కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ గురుకులాలు కస్తూర్బా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతుందన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థులను గుర్తించి ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు విమల ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రామారావు, జెడ్పిసిఈఓ రమాదేవి, డిడబ్ల్యూఓ నర్మద, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి,మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, జిసిఈఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల చిత్రపటాల బహూకరణ



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలో ఓరుగంటి వేణుబాబు జ్ఞాపకార్థం వారి తండ్రి మాజీ ఎస్ఎంసి చైర్మెన్ ఓరంగంటి నర్సయ్య, తమ్ముళ్లు ఓరుగంటి శ్రీనివాస్, ఓరుగంటి మురళి, ఓరుగంటి మధుల సహకారంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు జాతీయ నాయకులకు సంబంధించిన 20 చిత్ర పటాలను బహుకరణ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్,ఉపాధ్యాయ బృందం గోపి, యాదగిరి, పీఈటి రాజేందర్, ప్రవీణ్ కుమార్, హరినాథ్, శ్రీనివాసరావు, ఆజాద్ చంద్రశేఖర్, బిక్షపతి, కుమార్, యాకయ్య, లక్ష్మీ నరసమ్మ, శిరీష, రాజేందర్, యాకూబ్ పాషా, శరత్‌లతోపాటు గ్రామస్తులు పింగిలి ప్రభాకర్, ఎండి అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ యాకయ్య



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోమటిపల్లి గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో యువతకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య మాట్లాడుతూ దేశానికి వెన్నెముక యువత అని, వారి శారీరక ధృడత్వానికి, ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. వీటిని యువత ఉపయోగించుకోవాలని అన్నారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు 3,016, 2,016 రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతులను సర్పంచ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాకమూర్తి, పూజారి కొమురయ్య, చిర్రగోని యాకమూర్తి, శేరి శ్రీనివాస్, గడ్డం అయిలయ్య, మేకల ఉమ, అల్లి వెంకన్న, మద్దెల బిక్షపతి, జల్లె శ్రీను, ఉమ్మగాని వెంకన్న, ఈసంపల్లి మల్లయ్య, ఆరెందుల మహేశ్వర చారి, కొమ్మనబోయిన ఐలయ్య, పొనుగోటి వెంకన్న, కూరెల్లి నర్సయ్య, జెడ్పీహెచ్ఎస్ కోమటిపల్లి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రేపోని గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక బుధవారం సందర్శించి వైద్య సిబ్బంది పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు కంటి వెలుగు యొక్క సమాచారాన్ని పూర్తి స్థాయిలో లేకపోవడానికి గల కారణాలు అడిగారు. దంతాలపల్లి పీహెచ్‌సిలో డిప్యూటీ డిఎంహెచ్వోతో పాటు వైద్యుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కంటి వెలుగులో ఉన్న నియమ నిబంధనలను పాటించి కంటిచూపు బాధితులకు సత్వరమే కంటి అద్దాలను పంపిణీ చేయాలన్నారు.ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. కంటి వెలుగు కేంద్రాలలో సరైన రికార్డు నమోదు చేస్తూ రోజుకు 300 మందిని హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, డిప్యూటీ డీఎంహెచ్వో మురళీధర్, తహసిల్దార్ శివాని, ఎంపీడీవో విజయలక్ష్మి,ఏపీఎం సంజీవరావు, మండల వైద్య అధికారులు విజయ రెడ్డి, స్పందన, చైతన్య, సిహెచ్ఓ బాలాజీ నాయక్, సీసీలు జి.రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, చలపతి, కళావతి, బి. వెంకన్న, డి.వెంకన్న పాల్గొన్నారు.

నిధులు, విధుల దుర్వినియోగం పై కలెక్టర్ ఆగ్రహం..

మండలంలోని రేపోని గ్రామంలో ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి అభివృద్ధి కొరకు మంజూరు అయిన 31 లక్షల రూపాయల నిధులను సద్వినియోగం చేసుకోకపోవడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచలేదని, సర్పంచ్, ప్రధానోపాధ్యాయుడిపై జిల్లా కలెక్టర్ శశాంక ఆగ్రహం వ్యక్తం చేశారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి : వనాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సిహెచ్ వనాకర్ రెడ్డి అన్నారు. వారం రోజులుగా మండలంలోని అమ్మాపురం గ్రామంలో 4,475 మంది జనాభాకు 1,264 మందికి కంటి పరీక్షలను బుధవారం వరకు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న 210 మందికి కళ్ళఅద్దాలు, మందులు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. కంటి ఆపరేషన్ కేసులకు ప్రభుత్వమే ఉచితంగా రవాణా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమార్, కృష్ణ, కంటి వెలుగు సిబ్బంది దేవేందర్, మహేష్, రాజారామ్, కమల, శారద, ఆశా వర్కర్లు, అంగన్వాడీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆహార భద్రతకు మోడీ సర్కార్ తూట్లు

కొత్త రేషన్‌కార్డుల జారీ నిలుపుదల - బీజేపీ దుష్ట పాలనకు చరమగీతం పలకాలి - సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్

నవతెలంగాణ-జనగామ



దేశ ప్రజల ఆహార భద్రతకు కేంద్ర మోడీ సర్కారు తూట్లు పొడుస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ అన్నారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోవిడ్-19 సంక్షోభం తర్వాత కోట్లాది కుటుంబాలు పేదరికంలో కూరుకుపోయాయి అన్నారు. వీరికి నెలవారీ ఆదాయం గల్లంతయి జీవించడమే గగనంగా మారిందన్నారు. 2021లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు అనూహ్యంగా పెరిగాయి అని తెలిపారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానాల వల్ల ఎక్కడా కూడా కొత్త రేషన్ కార్డుల జారీ చేపట్టడం లేదని అన్నారు. దాంతో కోట్లాది కుటుంబాలు ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలోకి రాకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ప్రస్తుత జనాభాకు, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అమలుజేయనందు వల్లే కోట్లాది మంది పేదలునష్టపోతున్నారని తెలిపారు.కేంద్రం 2011 జనాభా లెక్కల్నే ఇప్పటికీ చూపుతోందని అన్నారు. వాస్తవానికి పీడీఎస్‌ను విస్తరించాలన్న ఉద్దేశ్యం కేంద్రానికి లేదన్నారు. జనాభా పెరుగుదల సూచికలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) 2013లో అమల్లోకి వచ్చింది అని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పీడీఎస్‌ను అమలుజేయాలని పేర్కొన్నారు. ఆహార ధాన్యాల్ని కేటాయించే బాధ్యత కేంద్రానిదైతే, లబ్దిదారులను గుర్తించటం, పథకాన్ని సమర్థంగా అమలు జేయటం రాష్ట్రాల బాధ్యతని తెలిపారు. ప్రస్తుతం దేశంలోని 81.34కోట్ల మంది ఆహార భద్రతా చట్టం కిందకు వస్తున్నారని అని తెలిపారు. దేశంలో ఎంతోమంది పేదలకు రేషన్ కార్డుల్లేవని, పీడీఎస్ పథకం విస్తరించటం లేదని, కొత్త కార్డులు పొందేందుకు అర్హులైన వారెంతో మంది ఉన్నారని అన్నారు. జనగణన 2021లో మొదలవ్వాలి కానీ ఎప్పుడో 12 ఏండ్ల క్రితం (2011) చేపట్టిన జనాభా లెక్కల ప్రకారం పీడీఎస్ పథకం అమలవుతోందన్నది అని విమర్శించారు. పేదలు, మధ్య తరగతి సంఖ్య గణనీయంగా ఉందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయా వర్గాల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. తాజా జనాభా లెక్కలు లేకపోవటం వల్ల దాదాపు 10కోట్ల మందికి అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. మోడీ సర్కార్ తీరువల్ల భారత్‌లో ఆకలి సమస్య తీవ్ర స్థాయికి చేరుకుందని తెలిపారు. అందువల్లే ప్రపంచ వ్యాప్తంగా పలు సూచికల్లో భారత్ ర్యాంక్ దిగజారుతోందని విమర్శించారు.దాదాపు 8ఏండ్లుగా ప్రజా ఆరోగ్యం, విద్యపై కేంద్రం అశ్రద్ధ చేస్తున్నది. మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంతా అటకెక్కింది అన్నారు.దేశ జీడీపీలో నిధుల వ్యయం కేవలం 1.4 శాతానికి పరిమితమైందన్నారు. ఉపాధి హామీ, గ్రామ్ సడక్ యోజన, మధ్యాహ్న భోజనం, ఆయుష్మాన్ భారత్ మొదలైన వాటిపై బడ్జెట్ గణాంకాలు అంత గొప్పగా ఏమీలేవన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగాపేరొందిన 'ఉపాధి హామీని బలహీన పర్చడానికి కేంద్రం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. దేశంలో బీజేపీ దుష్ట రాజకీయం చేస్తుందని, రానున్న రోజుల్లో నరేంద్రమోడీ ప్రభుత్వానికి చరమ గీతం పలికి తగిన బుద్దిచెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, ఇరి అహల్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, బోడ నరేందర్, సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, భూక్యా చందు నాయక్, బెల్లంకొండ వెంకటేష్, మునిగేల రమేష్, మండల కార్యదర్శులు బొడ్డు కర్ణాకర్, మాచెర్ల సారయ్య, సాదం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలి : మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



శ్రీ కంఠమహేశ్వర స్వామి కృపతో గౌడ సంఘం సభ్యుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని, కలిసి కట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ కంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, జాతర వేడుకలకు మంత్రి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. ఈగౌడ సంఘం శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి గతంలో 5 లక్షల రూపాయలు ఇచ్చానని గుర్తు చేశారు. మున్సిపాలిటీ నుంచి రోడ్, బ్రిడ్జి, ఆలయ అభివృద్ధి పూర్తి స్థాయిలో చేయిస్తానని, మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలే ప్రకటించారని, సంఘానికి స్థలం ఉంటే కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని, సంఘం వాళ్ళు పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు చేసుకోవచ్చునని అన్నారు. పర్వతగిరిలో గుట్ట మీద శివాలయం కడుతున్నానని, కాకతీయుల కాలంలో కట్టింది ఇది కాల క్రమేణా శిథిలం కావడంతో పునః ప్రతిష్ట చేస్తున్నామన్నారు. ఈ నెల 27,28 తేదీల్లో మీరు అంతా కుటుంబంతో వచ్చి, మా ఇంట్లో భోజనం చేసి వెళ్ళాలని, భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే అందరి కష్టాలు తీరుతాయని, పాపాలు చేసినోళ్లు బాగున్నారు... బంగళాలు కడుతున్నారు... కార్లలో తిరుగుతున్నారు అని బాధ అనిపిస్తుంది. కానీ అది తాత్కాలికమే అని ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, రూరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగాల వెంకట్ నారాయణ గౌడ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్

నవతెలంగాణ-జనగామ



జిల్లాలో అర్హులైన ప్రతి దళితునికి దళిత బంధు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ డిమాండ్ చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏవో మన్సూరికివినతి పత్రం అందజేశారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బొట్ల శేఖర్ పాల్గొని మాట్లాడారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దళితులకు ఏ విధమైన ఉపాధి లేక పెయింటింగ్ వర్కర్లుగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఏ విధమైన లబ్ధి చేకూరలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మంచి సదుద్దేశంతో దళితులందరూ అభివృద్ధిలోకి రావాలని దళిత బంధు అమలు చేశారు. కానీ కొంతమంది స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ అసలైన నిరుపేదలకు చెందకుండా ఈ పథకాన్ని పక్కతోవ పట్టిస్తున్న పరిస్థితి కనబడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పూర్తిగా గ్రౌండ్ వర్క్ చేసి నిజమైన లబ్దిదారులకు దళిత బంధు ఇచ్చి వారి అభివృద్ధికి పునాదులు వెయ్యాలని కోరారు. గతంలో మొదటి విడత అని చెబుతూ నియోజకవర్గానికి కొంత మందికి మాత్రమే దళిత బంధు ఇచ్చారని, రెండో విడతలో ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లాలో ఉన్న దళితులను ఏకం చేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి, పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్‌కుమార్, సిఐటియు నాయకులు గంగారబోయిన మల్లేష్ రాజ్, కెవిపిఎస్ నాయకులు బండ నాగరాజ్, బండ శ్రీనివాస్, నల్ల ప్రణయ్, జిల్లా పెళ్లి పవిత్ర, పసుల శోభ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో సాగులో ఉన్న వరి, మిరప, మొక్కజొన్న, బొబ్బెర పంటలలో కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల సమన్వయకర్త డాక్టర్ ఎస్.మాలతి, మండల వ్యవసాయ అధికారి బి.రాంజీ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. వరి పంట పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని, వాటి నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి, మిరప, మొక్కజొన్న, బొబ్బెర పంటలలో ఉన్న పురుగు ఉధృతిని గమనించి వాటి నివారణ గురించి రైతులకు సూచించడం, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాంబాబు, మహేష్, క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, ఏఈఓ సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చెల్లింపులకు ఆధార్ కార్డు లింక్ తప్పనిసరి

ఈజీఎస్ ఏపీఓ మంగమ్మ

తెలంగాణ-మరిపెడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చెల్లింపులకు ఆధార్ కార్డు లింకు తప్పని సరిగా చేయించుకోవాలని ఏజిఎస్ ఏపిఓ మంగమ్మ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఆధార్ కార్డు లింక్ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలకు ఆమె పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న వారికి ఆధార్ కార్డు లింకును తప్పని సరిగా చేయించుకోవాలని సూచించారు. మరిపెడ మండలంలో 44 గ్రామపంచాయతీ పరిధిలో 25, 193 మంది ఉపాధి కూలీలు ఉన్నట్లు వారిలో ఇప్పటివరకు సుమారు 18,193 మంది ఇప్పటికే ఆధార్ కార్డు లింక్ చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 75 శాతం లింకు చేసినట్లు ఇందులో ఇప్పటికే ఆధార్ కార్డు లింక్ కానీ వారు ఆయా గ్రామాలలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ విద్యాసాగర్, సురేష్, డేటా ఆపరేటర్ ఉమా, తదితరులు ఉన్నారు.





మృతి చెందిన కుటుంబాలకు కోరం కనకయ్య పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వేమిశెట్టి కోటేశ్వరరావు తల్లి అనారోగ్యం కారణంగా మరణించడంతో వారిని వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ కోరం కనకయ్య బుధవారం పరామర్శించారు. కోటేశ్వరరావు అమ్మగారి ఆత్మ శాంతించాలని అన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం...

కొత్తగూడెం గ్రామానికి చెందిన మాడే రాములమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కనకయ్య పరామర్శించి వారికీ ప్రగాఢ సానుభూతి తెలియజేసి రాములమ్మ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇర్సులాపురం గ్రామానికి చెందిన రాసామళ్ళ రోషయ్య సంవత్సరీకం కార్యక్రమానికి హాజరై చనిపోయిన రోషయ్యను స్మరించుకున్నారు.

ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయొద్దని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి దేవసేన ఉత్తర్వులు ఇవ్వడాన్ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మానుకోట జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు అన్నారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉపాధ్యాయులు తమహక్కుల కోసం ధర్నాలు, పోరాటాలు చేస్తున్నారని, అది కూడా వారు పాఠశాలలో సెలవులు పెట్టి వస్తున్నారని, సెలవులు అనేవి ఉపాధ్యాయుని యొక్క ప్రాథమిక హక్కు దాని వినియోగించడం ఉపాధ్యాయుని హక్కు అని ఆయన అన్నారు. కాబట్టి ఇలాంటి ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కంటి వెలుగు ఓటర్లకేనా...?



నవతెలంగాణ-బయ్యారం

కంటి వెలుగు ద్వారా కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం ఓటర్లే టార్గెట్‌గా ప్రభుత్వం రాబోయే ఎన్నికలలో ఓట్ల కోసమే ఓటర్లకు కంటి వెలుగు, మైనర్లకు చీకటి వెలుగు అనే చందంగా ప్రభుత్వం ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుందని బయ్యారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటివెలుగు ఓటర్లకేనా..? పథకాలన్నీ ఓట్ల కోసం సీట్ల కోసమేనా..? రాష్ట్రంలో 16 లక్షల మంది చిన్నారులు కంటి సమస్యలతో బాధపడుతుంటే ప్రభుత్వం మాత్రం మేజర్లకు మాత్రమే కంటి వెలుగు కార్యక్రమం వర్తింప చేయడం సిగ్గు చేటన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మైనర్లకు అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవాలని, కంటి వెలుగు కార్యక్రమంలో అంధులకు కంటి అద్దాలు ఇవ్వకుండా జాప్యం చేయడం సరి కాదని విమర్శించారు.

ఎస్పీకి ఆహ్వానం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త దేవాలయం ప్రథమ వార్షికోత్సవానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను కేసముద్రం అయ్యప్ప అన్నదాన సేవ సొసైటీ కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి, లక్కాకుల సత్యనారాయణ ఆహ్వానించారు. కేసముద్రం మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ఈనెల 26 నుంచి 28 వరకు జరుపుతున్నామని, మహబూబాద్ జిల్లా ఎస్పీ శరత్‌పవార్‌ను ఆహ్వానిస్తున్నట్లు అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ కమిటీ వారు తెలిపారు.

లోడీ సాంఘిక సేవా సంస్థ స్వచ్ఛంద కార్యక్రమాలు

నవతెలంగాణ-తరిగొప్పుల

లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ వారి సహకారంతో విజయపాల్ రెడ్డి గారి ఆదేశానుసారంగా మండలంలోని 16 తండాలలో 200 వర్మికంపోస్ట్ ఫీడ్స్ కల్పించడం పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.బాలశౌరి మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి కేంద్రీయ వ్యవసాయ పద్దతులలో పంటలు పండించాలని, అందుకోసం మండలంలోని16 తండాలలో గల 200 మంది రైతులకు వర్మి కంపోస్ట్‌కి ఫీడ్స్ కట్టిస్తున్నట్లు, వీటిని రైతులు పెంట, చెత్త తొక్కుడు లాంటివి అందులో వేసి రెండు రోజులకు ఒకసారి నీరు చల్లినట్లయితే అది 60 రోజుల నుండి 75 రోజుల వరకు వర్మికంస్ట్ ఎరువుగా తయారు అవుతుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోని పంటలు పండించాలని దీని వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఆహారాన్ని తీసుకున్న ప్రజల అందరూ కూడా ఆరోగ్యంగా ఉంటారని, రసాయన ఎరువులు వాడితె భూమి కూడా సారాన్ని కోల్పోతుందని, వర్మి కంపోస్ట్ ఎరువులు వాడటం వల్ల భూసారం పెరుగుతుందని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల ఫీల్డ్ కో-ఆర్డినేటర్ కేడం సత్యనారాయణ, కనకం రవీందర్, భూక్య బిచ్చు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్‌వోగా దుబార్ల సాయిలు

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన డిఎల్ఓ అయినా దుబార్ల సాయిలును ఉత్తమ బిఎల్ఓగా ఎంపికయ్యారు. దీంతో సాయిలు సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక బిఎల్ఓ దుబార్ల సాయిలును శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అధికారుల ఆదేశాల మేరకు విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పూర్తి స్థాయిలో విధులు నిర్వహించినందుకు ఉత్తమ బీఎలోగా ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, అడిషనల్ కలెక్టర్ డేవిడ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-గూడూరు

హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్‌ను, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌ను గూడూరు మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, గూడూరు మండలానికి చెందిన రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, నెల్లికుదురు జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, లెక్కల యశ్పాల్ రెడ్డి ఉన్నారు.

ఏజెన్సీ మండలాల్లో ప్రభుత్వ వైద్యులను నియమించాలి

కలెక్టర్‌కు బీజేపీ నేతల వినతి

నవతెలంగాణ-గూడూరు



ఏజెన్సీ మండలాలైన గూడూరు, గార్ల వైద్య విధాన పరిషత్‌లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ కలెక్టర్ శశాంక్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా గూడూరు, గార్ల సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత ఉందని, ప్రజలు చాలా ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు తెలిపారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి భారత్, కట్టమూరు తరంజిత్ రెడ్డి, దినేష్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

వట్టివాగు జాతర మండమెలుగే పండగ

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండలంలోని చింతలగట్టు ఒట్టివాగు సమ్మక్క సారలమ్మ మినీ జాతర పురస్కరించుకొని ముందస్తుగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల మండే మెలిగే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండమెలిగే కార్యక్రమంలో భాగంగా అడవిపూలతో అలంకరణ, గుడి శుద్ధి చేయడం, పొలిమేర కట్టడి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్ దంపతులు, ప్రధాన పూజారి దారం సిద్దు, కారం లక్ష్మయ్య తాటి సుధాకర్, కమిటీ నిర్వాహకులు అధ్యక్షులు పి.నాగయ్య, కార్యదర్శి వాసం భద్రయ్య, సహదేవులు పెనుకా ప్రభాకర్, వివిధ గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

సైదులుకు సన్మానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ కోఆర్డినేటర్‌గా ఎన్నికైన రెడపంగి సైదులుని బుధవారం శాలువాతో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఈజీఎస్ రూరల్ డెవలప్‌మెంట్ స్టేట్ డైరెక్టర్, కొడకండ్ల ఎంపిటిసి దళితరత్న అందె యాకయ్య సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైదులు మరెన్నో పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్, రాజన్న, యువసేన గ్రామ శాఖ అధ్యక్షులు (వడిచర్ల) గుగ్గిళ్ళ శ్రీకాంత్, సీనియర్‌నాయకులు బక్కరవి, జనగాం యాదగిరి పాల్గొన్నారు.

మూడేళ్ల చిన్నారి పై అత్యాచార యత్నం

కేసు నమోదు - నిందితుడికి దేహశుద్ధి చేసిన స్థానికులు

నవతెలంగాణ-గార్ల




అభం... శుభం... తెలియని మూడేళ్ల చిన్నారి పై అత్యాచార యత్నం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మద్దివంచ పంచాయతీ కొత్త తండాకు చెందిన ఎస్. అశోక్ అనే వ్యక్తి ఇదే తండాకు చెందిన ఓ మూడేళ్ల చిన్నారి పై అత్యాచార యత్నం చేయబోతుండగా చిన్నారి కేకలు వేయడంతో పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామస్థులు కామాంధుడిని పట్టుకుని స్తంభానికి కట్టివేసి దేహశుద్ధి చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. చిన్నారి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

చిన్నారి పై అత్యాచారయత్నం చేసిన నిందితుడు అశోక్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అధికారులను కోరారు. ఐద్వా అధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





భద్రకాళి బండ్‌పై జాతీయ జెండా ఎగర వేయాలి
వరంగల్ మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

భద్రకాళి బండ్ పై జాతీయ జెండాను ఎగరవే యాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. హన్మకొండ భద్రకాళి బండ్ పైన ఏర్పాటు చేస్తున్న 150 అడుగుల జాతీయ జెండా పనులను నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ ప్రావీణ్య లు బుధవారం పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ జిడబ్ల్యూ ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో క్షేత్ర స్థాయిలో భద్రకాళి బండ్ పై సి జోన్ లో కొనసాగుతున్న అభివద్ధి, సుందరికరణ పనులైన ల్యాండ్ స్కేపింగ్, గ్రాండ్ ఎంట్రెన్స్, ఎలక్ట్రికల్, టాయిలెట్, గ్రానైట్ పనులను, గ్రీనరీ ఏర్పాటు పరిశీలించి, తగు సూచనలు చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచిం చారు. పనులన్నీ నాణ్యతతో చేయాలని ఇంజ నీరింగ్ అధికారులు, గుత్తేదారులను సూచిం చారు. వీరి వెంట బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,సి హెచ్ ఓ శ్రీనివాస్‌రావు, ఈఈ సంజయ్‌కుమార్, డీఈ రవి కుమార్ తదితరులు ఉన్నారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నల్లబెల్లి

రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ 2023 సంవత్సర క్యాలెండర్ ను మండల కేంద్రంలో బుధవారం రైతు సంఘం నాయకులు, సిపిఎం నాయకులు బొడిగె సమ్మయ్య, ఇస్లావత్‌రవి, కడియాల మనోహర్‌లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవరి 26 రోజున జిల్లా కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ జరుగుతుందని దీనిని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతుల పంటలు పండించుకోవడానికి కరెంటుసరిగా రావడంలేదని పైగా విద్యుత్ వినియోగదారులపై ఏసిడి చార్జీలు వేసి నడ్డి విరుస్తున్నారని విమర్శలు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారని పత్తి క్వింటాలుకు రూ.15వేలు ఇవ్వాలని, 60 ఏళ్ల దాటిన వ్యవసాయ కూలీలకు రూ.5వేలు పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడిగ రాయిలయ్య, రవి, నరేష్, నారాయణస్వామి, నాగెల్లిఏసోబు,గంగారపు లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

బీఎస్పీ నర్సంపేట కార్యనిర్వాహక ఇంచార్జ్‌గా కార్తీక్



నవతెలంగాణ-నల్లబెల్లి

బిఎస్‌పి సమీక్ష సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా నల్లబెల్లి మండలం, నారక్కపేటగ్రామానికి చెందిన వైనాల కార్తీక్ పనిచేస్తున్నప్పటికీ పార్టీలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కషి చేస్తున్నందుకుగాను వైనాల కార్తీక్‌ను నర్సంపేట నియోజకవర్గ కార్యనిర్వాహక ఇన్చార్జిగా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి మాదారపు రవికుమార్ తెలిపారని అన్నారు. పార్టీ బీసీకులస్తులకు 70 అసెంబ్లీ స్థానాలను కేటాయిస్తామని ముందస్తుగా ప్రకటించిన ఏకైక పార్టీ బిఎస్‌పి అన్నారు. ఎంతో నమ్మకంతో నాపై నర్సంపేట నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశాడు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

ఉత్తమ బిఎల్‌ఓ అధికారిగా గుడెల్లి ఉప్పలయ్య



నవతెలంగాణ-రాయపర్తి

పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉత్తమ బూతు లెవల్ అధికారిగా (బిఎల్‌ఓ) మండలం లోని మైలారం గ్రామపంచాయతీ కారోబార్ గుడెల్లి ఉప్పలయ్యను గుర్తించి జనగామ జిల్లా కలెక్టర్ కే శివలింగయ్య సన్మానం చేసే ప్రశంస పత్రాన్ని అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచ్ లెతాకుల సుమతి యాడవరెడ్డి ఉప్పలయ్యను అభినందించి సన్మానం చేశారు. పనిని గుర్తించి ప్రశంస పత్రాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్ కు మరియు మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రానికి చెందిన తనుగుల సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధితకుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఉపసర్పంచ్ వంగాల స్వాతిభగవన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అంకుస్,పాక్స్ డైరెక్టర్ వీర్ల వెంకటరమణ, బీఆర్ఎస్ నాయకులు కొగిల కోర్నెల్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో హౌస్ బుజుర్గ్ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ ఎస్కే రబీయాబీ హుస్సేన్ అన్నారు. 20 లక్షల రూపాయలతో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవనా నిర్మాణానికి బుధవారం ఎంపీపీ మార్క సుమలత-రజనీకర్, సర్పంచ్ రబీయాబి హుస్సేన్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. రోడ్లు,డ్రైనేజీ, నూతన గ్రామపంచాయతీలతో గతంలో కంటే హౌస్‌బుజుర్గ్ గ్రామం అన్నిరంగాల్లో ఆదర్శంగా అభివద్ధి చెందిందని వారు అన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనం కేటాయించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అరుణ, పిఆర్ అధికారులు పాల్గొన్నారు.

టిసిఆర్పీఏ క్యాలెండర్ 2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

టిసిఆర్పీఏ పోస్టర్ క్యాలెండరు - 2023 ను రాష్ట్ర ముఖ్య సలహాదారు వేలేరు సిఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జి నరేష్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లావిద్యాశాఖఅధికారి డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ హై, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, రాధ, ఎంఇఓ రామకిషన్ రాజు లతో కలిసి డీఈఓ హన్మకొండ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ హై మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కార్యక్రమాలలో సిఆర్పిలు ముఖ్య పాత్ర వహిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో పనిచేయాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌సి విజయకుమార్, డిఎల్‌ఎమ్ టి శ్రీకాంత్,సిఆర్పిలు సి హెచ్ రాజ్ కుమార్, వెంకటేశ్ ,కె రాజ్ కుమార్, టిసిఆర్పీఏ హన్మకొండ బాధ్యులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : నన్నపునేని



నవతెలంగాణ-వరంగల్

కార్మికుల సమస్యలు పరిష్కరానికి కషి చేస్తానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉన్న వివిధ రంగాల కార్మికులతో ఆత్మీయ అవగాహన సదస్సును భారత రాష్ట్రసమితి కార్మిక విభాగం ఆధ్వర్యంలో రాజశ్రీ గార్డెన్లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధరంగాల కార్మికులు భవన నిర్మాణం, ఆటో, హమాలీ, డ్రైవర్స్, పేయిం టర్స్, కూలీలు, స్ట్రీట్ వెండర్స్, శానిటేషన్, సెక్యూరిటీ, గుమస్తా తదితర సుమారు 60సంఘాల ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయా రంగంలోని కార్మికుల సంబంధిత సమస్యలు ఆ కార్మికులు, అధికారులతో మాట్లాడించి సమస్యల తక్షణ పరిష్కారం దిశగా చూసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వారితో చర్చించి పోలీసులతో సమన్వయం చేస్తూ,ఇతర కార్మిక విభాగాలకు ఆయా శాఖల అధికా రులతో మాట్లాడించి పరిష్కార మార్గాలు చూపారు. తాను కూడా ఒక కార్మిక బిడ్డనే అని, కార్మికులకష్టాలు అన్ని తెలుసన్నారు. ప్రమాదవశాత్తు తన తండ్రి చనిపోతే తద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బులు అప్పుడు వారికి ఆధారమయ్యాయని గుర్తు చేసుకున్నారు. కార్మికులకు ఏ సమస్య ఉన్నా మన కార్మిక నాయకుల దష్టికి తీసుకొస్తే పరిష్కార మార్గం చూపుతామని తెలిపారు.

నిరుపేద కార్మికులు, ప్రజల కోసమే 7 గురుకులాలు, 2 డిగ్రీ కలశాలలు తీసుకొచ్చామని నిరుపేదలందరికి మెరుగైన వైద్యం కోసం 1100వందల కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నా మని అత్యవసర వైద్యానికి ప్రభుత్వం ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పిస్తామని కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే కాలంలో కార్మికుల సమస్యలు పరిష్కరిచడ మే కాకుండా కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు సంక్షేమ పథకాలకు అర్హత లేని కార్మికులకు తన సొంత ఖర్చులతో ప్రమాద బీమా సౌకర్యం కోసం ఇన్సూరెన్స్ చేయిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో లేబర్ కమిషనర్ సునీత, ఆర్టీవో సిద్ధిఖీ అఫ్రిన్, ఎంవీఐలు,ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్, సీఐ బాలులాల్,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్, తదితరులు మాట్లాడుతూ కార్మికులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు బోగి సురేష్, జిల్లా నాయకు లు మ్రి శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, కార్మిక నాయకులు చింతాకుల సునీల్,ఇనుములమల్లేశం, మెడిది మధుసూదన్, ఆడెపు బిక్షపతి, యాకుబ్, రమేష్, సంజీవ్, రాజు, శ్రీధర్‌రెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు
పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట / ఐనవోలు / పర్వతగిరి

నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. నియోజక వర్గంలోని అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో బుధవారం ఆయా మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే అరూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాల పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా జరుగుతున్న అభివద్ధి పనుల వివరాలను అధికారులు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని అలాగే అభివృద్ధి పనులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మండలాల్లోని ప్రతీ గ్రామంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎక్కడైనా ఏమైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను ఆదర్శ మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త ఒకసైనికుడిగా పని చేయాలనీ పిలుపునిచ్చా రు. ఈ సమావేశంలో ఎంపీపీ అప్పారావు జెడ్పిటిసి మార్గం బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, మార్కెట్ చైర్మన్ స్వామి రాయుడు, ఆత్మ చైర్మన్ గుజ్జా గోపాలరావు, మండలంలోని సర్పంచులు, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు తుల కుమారస్వామి, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలులో జరిగిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జడ్పీవైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు,ఎంపీపీ మధుమతి రవీందర్ రావు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ జన్ను కుమారస్వామి,మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, పిఆర్ ఏఈ కవిత ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి : సీడీపీవో

నవతెలంగాణ-హసన్‌పర్తి

బాలికలు లక్ష్యసాధన దిశగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని భీమదేవరపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో పి.స్వరూప అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారాంతపు ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలల పరిరక్షణ అధికారి ఎస్.ప్రవీన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికా విద్య కోసం నేడు అనేక సంక్షేమ గురుకులాలు ఉన్నాయని, అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ప్రయోజకులు కావాలన్నారు. తల్లి తండ్రులు కన్న కలలను నిజం చేయాలంటే చదువు ఒక్కటే ఆయుధమని, సామాజిక మధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యకులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆడపిల్లల పట్ల ఉన్న వివక్ష రూపు మాపాలంటే ప్రతి బాలిక ఉన్నత చదువులు చదివి ప్రయోజకురాలు కావాలన్నారు. అప్పుడే సమాజంలో ఉన్న అంతరాలు రూపుమాపబడుతాయని ఆ దిశలో బాలికలు రాణించాలని ఆకాంక్షించారు. హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డిప్యూటీ సివిల్ సర్జన్ సూపరింటెండెంట్ డాక్టర్ వనపర్తి వాణిశ్రీ మాట్లాడుతూ ఆడ పిల్లలు ఎవరికీ బరువు కాదని వారిని బాధ్యతాయుతంగా మగ పిల్లలతో సమాన అవకాశాలు కల్పిస్తే వారు ఎంతో ప్రగతిని సాధిస్తారని అన్నారు. లింగ వివక్ష రూపు మాపుటకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. అనంతరం కెజీబీవి పిల్లలు లింగ వివక్ష పై ప్రదర్శించిన నత్య రూపం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్.కల్పన, బి.ప్రసూన, వి.స్వరూప, సోషల్ వర్కర్ జీ.సునీత, అంగన్‌వాడి టీచర్లు స్వప్న, శైలజ, పద్మ, మహేశ్వరి, విమల, విజయమ్మ, కళావతి, భవాని తదితరులు పాల్గొన్నారు.



కేయూ ఎగ్జామినేషన్ కంట్రోలర్ మల్లారెడ్డిని తొలగించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులకు అన్యాయం చేస్తున్న కేయూ ఎగ్జామినేషన్ కంట్రోలర్ మల్లారెడ్డిని తొలగించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ ముందు విద్యార్థు లకు ఎగ్జామ్స్ పెట్టకుండా కాలయాపన చేస్తున్న కంట్రోలర్ మల్లారెడ్డినీ తొలగించాలని విద్యార్థులు నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఎగ్జామినేషన్ కంట్రోలర్ మల్లారెడ్డిని కలుద్దామని డిగ్రీ ఇయర్ వైస్ విద్యార్థులు యూనివర్సిటీ ఎగ్జామ్స్ బ్రాంచ్ చుట్టూ తిరుగుతున్నప్పటికి విద్యార్థులను కలవకుండా గత రెండు సంత్సరాలుగా ఎగ్జామ్ నోటిఫికేషన్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఎగ్జామినేషన్ కంట్రోలర్ మల్లారెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మల్లారెడ్డి విద్యార్థుల పక్షాన ఉండకుండా విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ మీకు ఎగ్జామ్ పెడితే మీరుపాస్ అవుతారా అని విద్యార్థులను అవమాన పరచడం సిగ్గుచేటన్నారు. కాకతీయ యూనివర్సిటీ వీసీ విద్యార్థులకు ఎగ్జామ్స్ నోటిఫికేషన్ విడుదల చేయాలని చెప్పినా కానీ మల్లారెడ్డి ఎగ్జామ్స్ నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల పక్షాన కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఉండి ఇయర్ వైస్ విద్యార్థులకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో చాలామంది విద్యార్థులు చదువుకు, ఉద్యోగ కల్పనకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణాలోని అన్ని యూనివర్సిటీలలో ఇయర్ వైస్ విద్యార్థులకు ఎగ్జామ్స్ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించడం జరిగిందని కానీ కేవలం కాకతీయ యూనివర్సిటీ మాత్రమే విద్యార్థులకు ఎందుకు నోటిఫికేషన్ విడుదల చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయకుంటే కేయూ వీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ కళ్యాణ్, సాయి, చంటి, శేఖర్, సాగర్, ప్రశాంత్, వెంకటేష్, సురేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులు ఒరిజినల్ సర్వీస్ బుక్ తనిఖీ చేయించుకోవాలి
జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో భాగంగా ఈ నెల 27న స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ భాషాపండితులు వారి సంబందిత మండల కేంద్రంలో ఒరిజినల్ సర్వీసు బుక్‌తో తనిఖీ చేయించుకోవాల ని హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా సంబందిత మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి అర్హత కలిగిన ఉపాధ్యాయుల సర్వీస్ వివరములు పరిశీలించి, లిస్ట్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం హనుమకొండలో ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5గంటల వరకు పంపాలని వారు తెలిపారు.

మడిపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెక్కొండ

ఏఐసీసీ సభ్యుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం, టీపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అద్వర్యంలో మండలానికి చెందిన మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్లస్టర్ ఇంఛార్జి పెండ్యాల హరిప్రసాద్ ప్రకటించారు. మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా భూక్య దేవేందర్ ఉపాధ్యక్షులు భూక్య వీరన్న,తేజావత్ ప్రశాంత్. ప్రధానకార్యదర్శిగా భూక్య విజేందర్. కార్యదర్శులుగా తేజావత్ నగేష్,కోశాధికారిగా భూక్య ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా భూక్య వెంకన్న భూక్యా వీరన్న బానోత్ లింగ్యా బూత్ కమిటీ మెంబర్ గా భూక్య సంతోష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మడిపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా భూక్య చరణ్, ఉపాధ్యక్షులుగా భూక్య నితిన్,బానోత్ వినోద్,ప్రధాన కార్యదర్శి గా తేజావత్ సంతోష్, కార్యదర్శిగా పానుగంటి అశోక్ కోశాధికారిగా లావుడ్యా సుమన్.మడిపల్లి గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు భూక్య కిషన్ ఉపాధ్యక్షులుగా భూక్యా భద్రు .ఈ సందర్బంగా క్లస్టర్ ఇంచార్జి పెండ్యాల హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఈదు నూరి సాయి కష్ణ,అప్పలావుపేట గ్రామ ఉప సర్పంచ్ వూడుగుల అశోక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డినూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే పెద్ది, నేతలు



నవతెలంగాణ-నర్సంపేట

సౌత్ ఈస్ట్‌ఏసియా దావోస్ పర్యటన ముగించుకొని వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే తదితర బృందం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.దావూస్ పర్యటన ఫలితంగా హైదరాబాద్‌కు రూ.20 వేల పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు అంగీకరించడానికి మంత్రి కేటీఆర్ కృషి అభినందనీయమైనదని ఎమ్మెల్యే కృతజ్ఞతుల చెప్పారు.ఈ సందర్భంగా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ మునిగా వెంకట్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెడ్‌క్రాస్ అవార్డుల ప్రదానం



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తమిళిసై సౌందరరా జన్ నుండి వచ్చిన రాష్ట్ర స్థాయి అవార్డులను ఇండియ న్ రెడ్ క్రాస్ సొసైటీ, హన్మ కొండలో గురువారం అందజేశారు. అవార్డుకు ఎంపికైన కంప్యూటర్ ఆపరేటర్, బ్లడ్ డోనార్ మోటివేటర్ గుల్లె పెల్లి శివకుమార్, అకౌంటెంట్ మామిడి సురేష్‌లకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి జె.ఉపేందర్ రావు చేతులమీదుగా ప్రశంస పత్రా లు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ విజయ్‌చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ డా.కె.సుధాకర్‌రెడ్డి, రాష్ట్రపాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన అదనపు కరెంటు చార్జీలని తగ్గించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

పెంచిన అదనపు కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హసన్‌పర్తి 66వ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజలను దోచుకొని ఒక నికష్ట పరిపాలన కొనసాగిస్తూ వ్యహరిస్తున్నాడని అదనంగా కరెంటు చార్జీలు పెంచి పేద ప్రజల కష్టాన్ని కాజేస్తున్నాడని మండిపడ్డారు. తక్షణమే పెంచిన కరెంటు చార్జీలు వెన్నక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, సీనియర్ నాయకులు మారపెల్లి రామచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, ఉపాధ్యక్షులు బండారి శేఖర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్,డివిజన్ మహిళా మోర్చ అధ్యక్షురాలు గోడిశాల లలిత, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గరిగె మాధవి, దాసరి రాజు, గంట సత్యం, వెలుగటి తిరుపతి రెడ్డి, కుంభార్కర్ సాయి, కిరణ్, దాది మదుసుదన్, మారం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలి : పరికిపండ్ల

నవతెలంగాణ-ధర్మసాగర్

డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని సోషల్ రిఫార్మర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంగళవారం రాత్రి బొడ్డు ధనంజయరావు భారతరత్న బోధిసత్వ బిఆర్ అంబేద్కర్ గారిపై రచించిన గీతా ఆవిష్కరణ కార్యక్రమం హీరో ఫిల్మ్ సారధ్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో పరిచయం అవసరం లేని కొద్ది మంది పేర్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటి వారని అన్నారు.వారు తన జీవితకాలంలో ఎదురుకున్న స్థితిగతులు అంటరానితనం, అవిద్య, దారిద్రం మానవ విలువలు ఆయనను ఎంతో మనోవేదనలకు గురి చేసిన సంఘటనలను గుర్తు చేశారు. తాను రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలో స్ఫూర్తి ప్రదాతగా, ప్రపంచం మేధావులు గౌరవంతో ఆరాధిస్తే, మన దేశం ఆయనను విగ్రహాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారని అన్నారు.

వారి ఆశయ సాధనకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా చెప్పారు. ఆయన విగ్రహం పై జరిగిన దాడికి చెల్లించి బొడ్డు ధనుంజయ్‌రావు అంబేద్కర్ పైరచించిన గేయానికి ఆయన అభినందిం చారు. తను భవిష్యత్తులో మహనీయుల గురించి చేయబోయే ఏ కార్యానికైనా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తరాల సందీప్, పాల రవి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, బొడ్డు వసంతరావు, బొడ్డు అరుణ, బొడ్డు శోభ సోమయ్య, కోలిపాక వనమాల, బొడ్డు ప్రసాద్, బొడ్డు రాహుల్ రాయి, బొడ్డు ప్రభుదాస్, ఇసంపల్లి రమేష్,బొడ్డు వినోద్, గ్రామ ముఖ్య నాయకులు అంబేద్కర్ లిస్టులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గోడ ప్రమాదంలో కూలీకి గాయాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మడిపల్లి గ్రామం వెంచర్‌లో జరిగిన గోడ ప్రమాదంలో కూలీకి గాయాలైన ఘటన బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే మడిపల్లి గ్రామ శివారు వెంచర్‌లో బుధవారం కూలీలు పని చేస్తున్నారు. ఈ క్రమంలో గోడ కూలీ మాలోతు జగన్ అనే కూలీపై గోడ కూలడంతో రెండుకాళ్లు విరిగాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది పోరండ్ల నరేష్, జీ.అరుణ్‌కుమార్‌లు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో జెడి ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవిత శ్రీధర్ రెడ్డి బుధవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాస అభివద్ధికి తోడ్పడే దిశగా ప్రవచన కోయిల, మోటివేషనల్ స్పీకర్ అనంతలక్ష్మి నందివద, సైక్రియాటిస్ట్ శివప్రసాద్ గార్లచే వ్యక్తిత్వ వికాస అభివద్ధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు పరిసరాల పరిశుభ్రత శారీరక మానసిక ధైర్యం గురించిన విషయాలను తెలియజేశారు ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహారంతో పాటు యోగా లాంటివి చేయాలని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల విధేయతను కలిగి ఉండాలని సూచించారు. శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎన్నుకోవాలని వాటిని సాకారం చేసుకోవడం కోసం పాటుపడాలని తెలిపారు. చదువుపై దష్టి పెట్టి నూతనమైన, సజనాత్మకత ఆలోచనలు కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్స్కు, జెడి ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు జ్ఞాపకం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, జెడి ఫౌండేషన్ నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నెల్లుట్లలో ఇంటింటికీ కంటివెలుగు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఒకటోవ వార్డు సభ్యులు ధీకొండ రాజు బుధవారం కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది, ఆశవర్క్సతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశవర్క్స పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది

















నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు స్వచ్ఛందంగా ఓటర్ నమోదులో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య కోరారు. ఓటరు నమోదు దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ పక్కన ఉన్న ఓ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అందుకే ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటర్ నమోదులో భాగస్వాములు కావాలని కోరారు. యువ ఓటర్ల చేతుల్లోనే భవిష్యత్తు ఆధారపడి ఉందని, నిజాయితీగా నిస్వార్థంగా ఓటు హక్కును వినియోగించుకుంటే మంచి నాయకుడు సమాజానికి లభిస్తాడన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల నుండి వచ్చిన యువ ఓటర్లను, వృద్ధ ఓటర్లను ఆయన సన్మానించారు. జాతీయ ఓటు దినోత్సవ సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు జనగామ చౌరస్తా నుండి వేడుకల మందిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మధు మోహన్, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, ఎన్నికల పర్యవేక్షణ శ్రీనివాస్, తహసిల్దార్ రవీందర్, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ఓటు హక్కు విలువైన ఆయుధమని తహశీల్దార్ అంజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులుచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అంజయ్య సమాజంలో ఓటు ఎంతో పవిత్రమైందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధుల భవిష్యత్తును నిర్దేశించేది ఓటేనని అన్నారు. ఓటును దుర్వినియోగం చేస్తే ఐదేళ్లు అనుభవించవలసి వస్తుందని అన్నారు. పవిత్రమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఫణి కిషోర్, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటను నమోదు చేసుకోవాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్ కుమార్ అన్నారు. బుధవారం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. స్థానిక సంస్థ కార్యాలయం నుంచి ఆర్టీసి బస్టాండ్ మీదుగా గాంధీ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వయోజనులు ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఓటు హక్కును ఉపయోగించు కోవాలని కోరారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం ప్రిన్సిపాల్ అజీజ్ బేగ్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక తహశీల్దార్ సూచన మేరకు జాతీయ 13వ ఓటర్ దినోత్సవంను ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ క్రిష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మొదటగా అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేసి, విద్యార్థులకు డ్రైయింగ్, వ్యాసచరన పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజీజ్ బేగ్ మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకొని, డబ్బు, కులం, మద్యం లాంటి దేనికి లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని,అవినీతి పరుల నాయకత్వాన్ని ప్రోత్సహించవద్దని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటగిరి, రమేష్ బాబు, సంతోష్, కొమ్మాలు, వీరన్న, ప్రసాద్, బాలకృష్ణ జ్యోతి, రాజు, రాజశేఖర్, మధు, నరేష్, వాహబ్, తాజుద్దీన్, లీల, వేణులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తా వరకు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలయేసు, శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్,ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ర్యాలీ ప్రదర్శన చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బస్వ సావిత్రి, వైస్ ఎంపిపి కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, ఆర్ఐ రాజు, ఆయా పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓటు విలువ పై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి రెహనా ఎంపిహెచ్‌డబ్ల్యు ఫస్ట్ ఇయర్, ద్వితీయ బహుమతి హరిత సీసీ ఫస్టియర్, ఉపన్యాస పోటీలో బెనహర్ ప్రథమ బహుమతిని,ద్వితీయ బహుమతి నితిన్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుండి ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ రాపోలు ప్రభాకర్ మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, గణేష్, రాధిక, అరుణాకర్, శ్రీను, మహేష్, ఉదయ్ కుమార్, రహీంనిస, హరిత, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ కె.క్రిష్ణ వేణి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారిణి కె.క్రిష్ణవేణి, జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఉపాధ్యాయుడు శ్రీకాంత్, విద్యార్థులు చేత ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని వివరించారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఓటు హక్కును ఉపయోగించు కోవాలని కోరారు.ప్రజలకు ప్రజాస్వామ్యంపైన, ఓటు హక్కు పైన అవగాహన కల్పించాల్సిన భాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయులపైన ఉందన్నారు. ప్రత్యేక రంగవల్లుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.నూతన ఓటు హక్కు పొందిన వయోజనులకు కొత్త గుర్తింపు కార్డులు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ క్రిష్ణ, సర్పంచ్ సురేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు అజమోయినుద్దీన్, ఎమ్మెల్యే పీఆర్వో పసునూరి మహేందర్, ఆర్ఐ లు అర్జున్, రవీందర్, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఎపీఎం కవిత, ఏపీఓ ప్రేమయ్య, పంచాయితీ కార్యదర్శి సత్యం, చింత క్రిష్టాఫర్, మహిళా సంఘాల నాయకులు, ఆశాలు, అంగన్ వాడి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : నెల్లికుదురు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తాసిల్దారు యోగేశ్వరరావు తెలిపారు. తాసిల్దార్ కార్యాలయావరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఎంపీడీవో శేషాద్రి వెలుగు ఏపీఎం సంఘ ఉపేందర్, నెల్లికుదురు కాంప్లెక్స్ వారితో కలిసి బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న బూతు లెవల్ ఆఫీసర్‌లు గ్రామాలలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి, ఎమ్మార్వో యాకూబ్ పాషా, ఎంపీఓ బండారు పార్థసారథి ఏపీవో గడ్డం మాధవి సీసీలు పాల్గొన్నారు.

బయ్యారం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో రెవెన్యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, నచ్చిన వ్యక్తిని గెలిపించుకునే గొప్ప అవకాశాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగిందని, స్వాతంత్రం రాకముందు డబ్బున్న వారికి మాత్రమే ఓటు హక్కు ఉండేదని నేడు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తమకు నచ్చిన వ్యక్తిని ధనిక, పేద, కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా ఎన్నుకునే అవకాశం ఉన్నదని, ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు రమేష్, ఎంపీడీవో చలపతిరావు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం స్టేషన్ హై స్కూల్లో రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం విద్యార్థులకు ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది అని తహసీల్దార్ ఫరీదుద్దిన్ తెలిపారు. అనంతరం జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థులు బూత్ లెవల్ అధికారులు చదివి ప్రతిజ్ఞ చేసి సీనియర్ సిటిజెన్ ఓటర్లకు పూల దండ వేసి శాలువాతో సత్కారించడం జరిగింది. కొత్తగా ఓటు వచ్చిన యువతకు కూడా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ కృష్ణప్రసాద్, హెచ్ఎం శాంత కుమారి, బీఎల్వో లు బెజ్జం భరత్ కుమార్, లలిత, స్వర్ణలత, పుష్పలీల, లలిత, జ్యోతి, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఓటర్లు పాల్గొన్నారు .

గార్ల : భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ఆర్ గోవిందరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే గొప్పదన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని, తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆనంద్ కుమార్, సురేష్, జోగ్యానాయక్, రవీందర్, సోమన్న, నాగేశ్వరరావు, రాంబాబు, శ్రీనివాస్, ప్రసాద్‌రావు, సుజాత, స్రవంతి, నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ తహశీల్దార్ మామిడి అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఓటర్స్ డే సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థినీలతో ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎక్కవ సార్లు ఓటు హక్కును వినియోగించుకున్న వృద్దులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, రోజారాణి, ఎస్సై సతీష్, సర్పంచ్ నూనావత్ రమేష్, ఎంపీటీసీ నూకల రాధిక సురేందర్, రెవిన్యూ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు దేశ సంక్షేమానికి, దేశ అభివృద్ధికి పునాది లాంటిదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ చందా నరేష్ సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని ఇది నిరంతర పక్రియ అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బిఎల్ఓల ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. అంతేకాకుండా ఆధార్ లింకేజీ, ఆన్లైన్ ద్వారా ఓట్ల నమోదు పక్రియ గురించి తహసిల్దార్ వివరించారు. నేటి యువత విద్యతోపాటు నైతిక విలువలను పెంపొందించుకున్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలకు సువరిపాలన అందించే ఒక మంచి లక్షణాలు కలిగిన అభ్యర్థిని ఎన్నికల సమయంలో ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవాలన్నారు. సమాజంలోని విద్యావంతు ం, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్, ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు, ఉపాధ్యాయులు సుబ్బారావు,రాకేష్ శర్మ, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్, పాలకుర్తి నియోజకవర్గం సహాయ ఓటరు నమోదు అధికారి భూక్య పాల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఓటు ఒక ఆయుధమని అన్నారు. సమాజ మార్పు కోసం ఓటు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరంతహశీల్దార్ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఓటర్ల దినోత్సవం గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులు ఓటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన ఓటర్లను, సీనియర్ ఓటర్లను సన్మానించారు.ఉత్తమ బూత్ లెవెల్ సూపర్వైజర్, ఆపరేటర్, బూత్ లెవెల్ అధికారులకు, బహుమతులను అందజేశారు. జాతీయ ప్రధాన ఎన్నికల అధికారి ఉపన్యాసం, పాటలు ఆలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్ ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు ప్రజాప్రతినిధులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకై సమిష్టిగా కృషి చేద్దాం

రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లేపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ గెలుపుకై సమిష్టిగా కృషి చేద్దామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లేపల్లి క్రిష్ణ అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవసరమని అన్నారు. ప్రజల అభ్యున్నతికి తోడ్పాటు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని, కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, భూ పంపిణీ, వ్యవసాయ రంగానికి ఉచిత కరెంట్, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి ఫీజు రీయంబర్స్‌మెంట్, మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా ఆరోగ్యశ్రీ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అందుబాటులో 108 వంటి ప్రజాహితమైన అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛా కేవలం కాంగ్రెస్ పార్టీలో మాత్రమే కలదని, పార్టీ విధివిధానాలు, ప్రజా సంక్షేమ పథకాలను అందించిన పార్టీగా ఆకర్షితమై పార్టీలో చేరానని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరిని కలుపుకొని పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని, అందుకోసం సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులతో కలిసి పనిచేస్తామని, సమన్వయంతో పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. నియోజకవర్గంలో కుల, మత, వర్గాలకతీతంగా పని చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బ్లాక్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్ రెడ్డి, సంపత్, బత్తిని ఎల్లాగౌడ్, నారాయణద్రి, దయాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్లా తిరుపతి, కొడపర్తి రవి, సునీల్, ముక్కెర వెంకటస్వామి, వేణు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు - పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని ఆర్యవైశ్యులు మంత్రి ఎర్రబెల్లిని కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్యులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యులు మంత్రిని కోరడంతో స్పందించిన మంత్రి ఎర్రబెల్లి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేస్తున్నానని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చారగొండ్ల సదానందం, ఉపాధ్యక్షులుగా చారగొండ్ల ప్రసాద్, బొవనగిరి కృష్ణమూర్తి, నంగునూరి రవీందర్, బిజ్జాల సోమన్న, ప్రధాన కార్యదర్శిగా రాపాక విజయ్, సహాయ కార్యదర్శిగా తమ్మి రాంబాబు, కోశాధికారిగా మారం శ్రీనివాస్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లుగా చారగొండ్ల శివ, గజ్జి సంతోష్ కుమార్, సలహాదారులుగా రాపాక సత్యనారాయణ, బోనగిరి రంగయ్య, ఇమ్మడి దామోదర్, చీదర జగదీష్, బజ్జూరి వేణుగోపాల్, దొడ్డ వెంకన్న, చారగొండ్ల రవి, రాపాక శేఖర్, తమ్మి కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





ధర్నాలను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ముందు అంగన్వాడీలు,జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. బుధవారం సిఐటియు పట్టణ కమిటీ సమావేశం జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ ఐసిడిఎస్‌కి బడ్జెట్ పెంచి పరిరక్షించాలని, అంగన్వాడీలపై పని భారాన్ని తగ్గించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ని వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మోటార్ సైకిల్ ఇవ్వాలని, అడ్డాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి 27న జరిగే ధర్నాల్లో అంగన్వాడి టీచర్లు, భవన నిర్మాణ రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, తోట శీను, గాడిపెళ్ళి శ్యాం, బత్తుల వెంకన్న, సారయ్య , రవి, వీరన్న, వెంకన్న, బిందు, పుష్ప, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూఎస్ బాలుర పాఠశాలలో ప్యానెల్ టీం పర్యటన

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర పాఠశాలలో బుధవారం ప్యానల్ టీం పర్యటించి ఆశ్రమ పాఠశాలలోనే విద్య బోధన పై సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల బోధనలు పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చెప్పే క్రమంలో తీసుకుంటున్న జాగ్రత్తలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు. పరిశీలన టీంకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు ప్యానల్ టీం ముఖ్యులు కోటేశ్వర్, కృష్ణ, యాకలక్ష్మి, శోభన్ బాబు, బాబు, సర్దార్‌లాల్, పద్మలు ఉన్నారు. పాఠశాల పీజీ ప్రధానోపాధ్యాయులు డి.రాములు, డిప్యూటీ వార్డెన్ ఏ.వీరయ్య, ఉపాధ్యాయులు దేవేందర్, మల్లయ్య, పాపయ్య, అనసూయ, కళ్యాణి, కృష్ణ, తిరుపతి, సుశీల, శీను, తదితరులు పాల్గొన్నారు.





108 డ్రైవర్ కుటుంబానికి భీమా చెక్ అందజేత

నవతెలంగాణ-గూడూర్

గూడూరు మండల కేంద్రంలోని 108 వాహనంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత ఏడాది మరణించిన ఏ.తిరుపతికి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమా చెక్కును బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ టీఎస్ -108 ఆపరేషన్ సంస్థ నుండి వచ్చే ఐదు లక్షల రూపాయల భీమ చెక్‌ని తిరుపతి భార్య స్వప్నకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 కార్యాలయంలో ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్, హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ వద్ది హరీష్, ఈఎంఈఎస్ రాము, చంద్రశేఖర్, నరేష్, ఎఫ్‌సి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు హామీలను అమలు చేయాలి

కిసాన్ మోర్చా డిమాండ్

నేడు జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో సంవత్సరం పైగా రైతంగ పోరాటాలు నిర్వహించిన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి రైతాంగానికి లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటి వరకు రైతాంగ సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించ లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అటవీ సంరక్షణ-2022 పేరుతో ఆదివాసి ప్రాంతాల ప్రజలను భూముల నుండి, గ్రామాల నుండి ఖాళీ చేయించి కార్పొరేట్ సంస్థలకు, బౌహుళ జాతి సంస్థలకు ఖనిజ సంపదను దారాదత్తం చేయడం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నాయని అన్నారు.

మోడీ సర్కార్‌కు నిజాయితీ ఉంటే తాను ఇచ్చిన హామీలు రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలని, కేంద్ర విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు రుణ విముక్తి చట్టం అమలు చేయాలని,రైతాంగ అమరవీరుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియ్ చెల్లించాలని, రైతాంగ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులన్నింటిని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేడు జరుగు నిరసన ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్ర దం చేయాలని రైతాంగానికి పిలుపు నిచ్చారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







విశ్రాంత ఉద్యోగుల సేవలు స్ఫూర్తిగా నిలుస్తాయి

నవతెలంగాణ-మహాదేవపూర్

విశ్రాంత ఉద్యోగుల సేవలు స్ఫూర్తిగా నిలుస్తాయని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో విశ్రాంత ఉద్యోగులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని వారితో కలిసి ప్రయాణ ప్రాంగణ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా బెంచీలను ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్‌లోనూ విశ్రాంత ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. విశ్రాంతిభవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంఈఓ అడపా రాజయ్య అధ్యక్షత వహించిన సమావేశంలో జెడ్పిటిసి అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీలు దుర్గయ్య, ఆకుతోట సుధాకర్, సీడీపీఓ రాధిక రెడ్డి, సీఐ కిరణ్, విశ్రాంతి సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రమూర్తి, మండల అధ్యక్షులు విక్రమ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రణయ్ కుమార్ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గోల్కొండ ప్రణయ్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సమక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎండీ బాబొద్దిన్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పోస్టల్‌లో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు

ములుగు ఐపీఓ రామ్మూర్తి

నవతెలంగాణ -తాడ్వాయి

కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి పోస్ట్ ఆఫీస్ (తపాల శాఖ) లోని అన్ని పథకాలకు వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్(ఐపీఓ) రామ్మూర్తి తెలిపారు. బుధవారం పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాదారుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బ్యాంకులు ఇచ్చే వడ్డీ కంటే పోస్ట్ ఆఫీస్ లో లభించే వడ్డీ ఎక్కువగా ఉందన్నారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని పొదుపు పథకాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు సవరిస్తూ వస్తుందని, ఇందులో భాగంగా జనవరి 1, 2023 నుంచి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెంచిందని అన్నారు.



నాయకులపై దాడి హేయమైన చర్య

• **ఎంఆర్‌పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ కరుణాకర్**

నవతెలంగాణ- తాడ్వాయి

నిన్న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్టీ ఎస్సీల వర్గీకరణపై స్పష్టత ఇవ్వాలని కోరిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర, నాయకులపై కార్యకర్తలపై ం దాడులు నిర్వహించడం హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ అన్నారు. బుధవారం మండలంలో ఎంఆర్పిఎస్ నాయకులతో సమావేశమై ఆయన మాట్లాడారు. దోపిడి వర్గాలకు వత్తాసు పలుకుతున్న బీజేపీ సిద్ధాంతకర్త దీన్ దయాళ్ అంత్యోదయ స్ఫూర్తిని తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ పై ఎన్నో వాగ్దానాలు చేసిన బీజేపి నేడు విస్మరించిందన్నారు. ఎస్సీలతో పెట్టుకుంటే బిజెపికి తెలంగాణలో రాజకీయంగా పుట్టగదలు లేకుండా చేస్తామని ధ్వజమెత్తారు. కేంద్రంలో బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బయ్యక్కపేట మొదలైన మండె మెలిగే పండుగ



నవతెలంగాణ - తాడ్వాయి

సమ్మక్క- సారక్క, మేడారం వనదేవతల మినీ జాతరలో భాగంగా సమ్మక్క వనదేవత పుట్టిన ఊరు బయ్యక్కపేటలో మండే మెలిగే పండుగ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసలుదారులు, తలపతులు అయిన చంద వంశీయులు సమ్మక్క పూజారులు, కుల పెద్దలు, వడ్డెలు, గ్రామస్తులు కలిసి డోలు వాయిద్యాలతో ఆదివాసి సంప్రదాయాల ప్రకారం గ్రామ పొలిమేరలో ధ్వజస్తంభాలను ఎత్తారు. గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. చంద వంశీయ పూజారులు ఉదయమే అడవిలోనికి వెళ్లి కొత్త ఎట్టి గడ్డిని తీసుకువచ్చి సమ్మక్క గుడిని అలంకరించారు. దీప దూప నైవేద్యాలతో మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తలపతిలు చంద్రబాబు రావు, చందర్ రఘుపతి, చంద పరమయ్య, చందా గోపాలరావు, చంద సత్యారావు, చంద కళ్యాణ్ కుమార్, చంద శేషగిరి, చంద స్వామి, చందా కృష్ణమూర్తి, కుల పెద్దలు చంద బతుకయ్య, మల్లెల సోమేశ్వరరావు, పూజార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నవతెలంగాణ-మంగపేట :

జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండలంలో అదికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేట, కమలాపురం, తిమ్మం పేట, మల్లూరు, రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులతో అధికారులు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి ఓటు విలువ, ప్రాముఖ్యతను తెలుపుతూ ప్లకార్డులను ప్రదర్శించి నివాదాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో విద్యార్థులు, అధికారులు, ఉపాద్యాయులు మానవహారం నిర్వహించి ఓటు వినియోగంలో ఎలాంటి అవకతవకలు, ప్రలోభాలకు గురికాకూడదంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పలు పాఠశాలల్లో విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించి ఓటును ఏ విధంగా వేయాలో ప్రాక్టికల్‌గా అర్థం చేసుకోగలిగే విధంగా తెలియజేశారు. తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఎస్సైలు తాహిర్ బాబా, రవికుమార్, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, ఎంపీడీఓ శ్రీదర్, ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్, ప్రధానోపాద్యాయులు చందా భద్రయ్య, కూరాకుల రవి, పొదెం మేనక, గడ్డం శ్రీనివాస్, పొదెం సమ్మయ్య పాల్గొన్నారు.



కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తహసీల్దార్ బైరి వీరస్వామి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ బైరి వీరస్వామి, ఎంపీడీవో పని చంద్ర పాల్గొని అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని యువకులకు ఓటర్ కార్డులను పంపిణీ చేశారు. ముప్పనపల్లి సర్పంచ్ సిదరి మౌనిక, సుమన్, కార్యదర్శి సంధ్య, ఆర్ఐ గణేష్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మహదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ అధ్యక్షులు రాణిబాయ్ రామారావు ఆధ్వర్యంలో ఎంపీడీఓ శంకర్, కార్యాలయ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది ఓటర్లతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాణి బాయ్ రామారావు మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా ,ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, ఈజీఎస్ ఏపీవో రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్యాంసుందర్, ఐకేపీ ఏపీఎం రవీందర్ , ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

గ్రామ పంచాయతీలో..

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, వార్డు సభ్యులు, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, బీఎల్ఓలు సుశీల, పద్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఎన్నికల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇన్ నరసయ్య ప్రసాద్ సరిత,విజయ రామారావు, ఇందిరా, సమ్మయ్య, వీరరాజు, శ్రీ గోదా, రమేష్, సంధ్య మోహన్, సదానందం, పాల్గొన్నారు



వ్యవస్థ మార్పునకు నాంది పలికేదే ఓటు

: సీఐ మేకల రంజిత్ కుమార్

నవతెలంగాణ - ములుగు

వ్యవస్థ మార్పునకు నాంది పలికేదే ఓటు అని ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్లో బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు . సీఐ రంజిత్ కుమార్, ఎస్సై ఓంకార్ యాదవ్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఓటు హక్కు పొందడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఎన్నికల ప్రణాళికను తెలియజేయడం వల్ల సమాజంలో ఎటువంటి నాయకులను ఎన్నుకోవాలో అవగాహన కలుగుతుందన్నారు. .ఈ మాక్ ఎలక్షన్ కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అజ్మీర రతన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించి నందుకు అభినందించారు వైస్ ప్రిన్సిపల్ బలుగూరి జనార్ధన్ పాల్గొన్నారు.



ఓటు ఒక ఆయుధం : ఎంపీడీఓ

నవతెలంగాణ రేగొండ

ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధంగా పనిచేస్తుందని దీనిని ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా ం వినియోగించుకోవాలని ఎంపీడీవో సురేందర్ గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సురేందర్ గౌడ్ రేగొండ మండలంలోని కోడవటంచ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను తనిఖీ చేశారు. ఓటరు దినోత్సవం సందర్భంగా పాఠశాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ పబ్బా శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది అంగన్‌వాడి కార్యకర్తలు కల్పన లలిత పాల్గొన్నారు.



వాజేడు : జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా వాజేడు మండల కేంద్రంలో తహశీల్దార్ గూడూరు లక్ష్మణ్ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.



జెడ్పీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ఈ నెల 19న బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ తాత మధు సుధన్ సోదరుడు తాత విశ్వేశ్వర రావు- నాగమణి కుమారుడు నిఖిల్ చౌదరి (28) మరణించగా బుధవారం ఖమ్మం జిల్లా తిరుమరాయ పాలెం మండలం పిండి ప్రోలు గ్రామంలో ఎమ్మెల్సీ తాత మధు, తాత విశ్వేశ్వర్ రావు లను వారి స్వగృహంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరీక గోవింద్ నాయక్ లు పరామర్శించారు. నిఖిల్ చౌదరి చిత్ర పటానికి నివాళి అర్పించారు. మేడారం జాతర బోర్డు డైరెక్టర్ సాని కొమ్ము అది రెడ్డి, తిరుమరాయ పాలెం మండల అధ్యక్షుల వీరన్న,కన్నయ్య, నేరెళ్ల శంకర్, రేణు కుంట్ల సురేష్, బల్గూరి నవీన్ పాల్గొన్నారు.



లారీని ఢీకొట్టిన టిప్పర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి నుంచి భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ పవర్ ప్లాంట్ చెల్పూర్‌కు నిత్యం బొగ్గు తరలిస్తున్న లారీలు, టిప్పర్లు ఓవర్ లోడ్ బొగ్గును తరలించడమే కాక అధిక వేగంతో వెళ్తున్నాయి. దీంతో చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి. బుధవారం మండలంలోని మల్లారం చెరువు వద్ద ఓ లారీని ఓవర్ టెక్ చేయబోయి ముందు నుంచి మరో లారీ ఢీకొట్టింది. దీంతో భారీ ప్రమాదం తప్పి ఢీకొట్టిన లారీ ముందుభాగం నుజ్జునుజ్జయింది. ప్రక్కసైడ్ ఉన్న క్లీనర్ తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది.

ఉపాధ్యాయులపై కర్ర పెత్తనం సహించం : యూటీఎఫ్

నవతెలంగాణ-మంగపేట :

బదిలీలు పదోన్నతుల సమస్యలపై ఉద్యమిస్తున్న ఉపాధ్యాయులను అణచివేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు చేస్తున్న కర్ర పెత్తనాన్ని యూటీఎఫ్ సహించదని జిల్లా శాఖ అధ్యక్షుడు గొప్ప సమ్మారావు, ప్రధాన కార్యదర్శులు రెడ్డి వాసుదేవరెడ్డి, ములకాల వెంకటస్వామిలు బుధవారం ప్రకటనలో హెచ్చరించారు. తమ హక్కుల సాధనకు ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు నిత్యం హైదరాబాద్ లో ఆందోళనలు చేయడాన్ని జీర్ణించుకోలేని ప్రభుత్వం విద్యాశాఖ ఉన్నతాధికారులను ఉద్యమకారులపై ఉసిగొలిపి కట్టడి చేయడానికి పాఠశాల విద్యాశాఖ సెలవుల అస్త్రాన్ని ప్రయోగించి బదిలీలు పదోన్నతులు పూర్తయ్యే వరకు సెలవులు ఇవ్వవద్దని జిల్లా విద్యాశాఖ అధికారులకు మౌఖిక ఆదేశాలివ్వడం ఇందుకు నిదర్శణమన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా వారి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేయడాన్ని యూటీఎఫ్ సహించదని హితవు పలికారు.

వల్లేంకుంట కార్యదర్శికి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని వల్లేంకుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేశ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. తోటి కార్యదర్శులు పలువురు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. .మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్,కుమార స్వామి, వంశీకృష్ణ, సాయి శరన్, సమ్మరాజు, శివ ప్రసాద్, సిహెచ్ రాజు, సునీత, వెన్నెల, సరిత, రమేష్, భాస్కర్, ప్రవీణ్, శంకర్ పాల్గొన్నారు.

కవిత అసత్య ప్రచారాలు మానుకోవాలి

• **ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ వేజ్ బోర్డు మెంబర్ మాధవ నాయక్**

నవతెలంగాణ- కోల్‌బెల్ట్:

సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులు అందుకుంటున్న జీతభత్యాలు, నూతన ఉద్యోగాలు, కాంట్రాక్టీకరణ తదితర అంశాలపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అసత్య ప్రచారాలు మానుకోవాలని ఏబికేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ వేజ్ బోర్డు మెంబర్ పి. మాధవ నాయక్ అన్నారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని తొమ్మిది రాష్ట్రాలలో ఉన్న జీతభత్యాలే ఇక్కడ వస్తున్నాయనడం సరికాదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కోలిండియాలో అన్ స్కిల్డ్ కాంట్రాక్ట్ కార్మికుడికి రూ.930 ఒక రోజుకిస్తుంటే సింగరేణిలో మాత్రం రూ.430 మాత్రమే ఇస్తున్నారని, కోలిండియాలో ఒప్పందమైన జీత భత్యాలు కాంట్రాక్ట్ కార్మికులకు అమలుపరచకుండా శ్రమదోపిడి చేస్తున్నారని అన్నారు. ఎక్కడా లేని విధంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని అన్నారు. సింగరేణి సంస్థకి రాష్ట్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా తాత్సారం చేస్తుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఏం చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సింగరేణికి 3500 కోట్ల రూపాయల డిపాజిట్ నిధులు ఉండగా ప్రభుత్వ హయాంలో అప్పులు కోసం తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు, డిఎంఎఫ్టి నిధులు ప్రభావిత ప్రాంతాలకు వాడకుండా ఇష్టం వచ్చిన విధంగా సిద్దిపేట, గజ్వేల్ తదితర ప్రాంతాలకు వాడడమే కాకుండా, ఒక ప్రజా ప్రతినిధి తన ఇంట్లో స్విమ్మింగ్ పూల్ కట్టుకోవడానికి సిఎస్సార్ నిధులు వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి హరీష్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రామగుండం మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకి రిజర్వేషన్ ఏర్పాటు చేస్తామనడం హాస్యాస్పదమని, వైద్య సీట్ల కేటాయింపు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విషయమని, మరి ఏనాడు ఎంసీఐ తో సంప్రదించి హామీలు ఇస్తున్నారన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించడం సబబు కాదన్నారు. ప్రస్తుత వేజ్ బోర్డులో 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్ సాధించినందుకు కార్మికులు ప్రతి గని లోను బీఎంఎస్ కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. టీబీజీకేస్ అధ్యక్షులు వెంకట్రావు తెలిసి తెలియక మాట్లాడుతున్నారని బిఎంఎస్‌కు ఎన్నికలలో డిపాజిట్ కూడా రాదని ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. రేపే కార్మిక సంఘం



ఎన్నికలు జరిగినా మేము సిద్ధంగా ఉన్నామని, ఓటమి భయంతోనే టిఆర్ఎస్- టీబీజీకేఎస్ లు ఎన్నికలకు వెళ్లకుండా కుంటి సాకులు వెతుక్కుంటున్నాయని ఆరోపించారు. అనంతరం అప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ ఏరియాలో తాత్కాలిక నివాసాలైన 670 బేరక్ లలో నివాసం ఉంటున్న కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించాలని అన్నారు. కార్మికులకు నిర్మించినటువంటి క్వార్టర్లను స్థానిక యాజమాన్యం 230 క్వార్టర్లను ఇతరులకు ఇచ్చే ఆలోచన చేస్తున్నదని, దీనిని సహించబోమన్నారు. కార్మికుల కోసం నిర్మించిన ప్లే గ్రౌండ్, క్లబ్బులు, జిమ్ములు, ఫంక్షన్ హాల్స్ అన్నీ కూడా కార్మికేతరుల ఆధీనంలో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో కార్మికులు బీఎంఎస్ గెలుపు తథ్యమన్నారు. బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి టీఎస్ పవన్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి వి. సుజేందర్, బ్రాంచ్ నాయకులు ఓరం లక్ష్మణ్, కదారి శంకర్, శ్రీనివాస్, డి. నారాయణ, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కోట గుళ్ళలో ఏనుమాముల ఎస్సై ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో బుధవారం వరంగల్ కమిషనరేట్ పరిధి ఏనుమాముల ఎస్సై శేషాల రాజన్ బాబు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎస్సై రాజన్ బాబును శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆయిల్ పామ్ సాగు పై రైతులకుఅవగాహన సదస్సు

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ పాల్గొని మాట్లాడారు.రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకు నూతన పంటలు, పద్ధతులను అనుసరించాలని అన్నారు.నూతన వ్యవసాయ పద్ధతిలను పాటిస్తూ, ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు పామ్ ఆయిల్ సాగు చేసుకోవాలని సూచించారు. పామ్ ఆయిల్ సాగు చేసిన ప్రతి రైతు 30 సంవత్సరాల వరకు తక్కువ శ్రమతో ఎక్కువ లాభం పొందవచ్చన్నారు. ఇతర సాగు పంటలకు ఎకరానికి వాడే నీరు ఆయిల్ ఫామ్ సాగుకు ఐదు ఎకరాల వరకు వాడవచ్చునని, మూడు సంవత్సరాల వరకు సబ్సిడీ ప్రభుత్వమే ఇస్తుందని పేర్కొన్నారు. రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కుడుదుల రాజబాబు, మండల వ్యవసాయ అధికారి రామకష్ణ, మండల విస్తీర్ణ అధికారి సరిత, రాజన్న, దివ్యవాణి, దీపక్ రెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్ రైతు వేదికలో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోబుధవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఉద్యాన శాఖ అధికారి డి. రమేష్ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ యొక్క సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను వివరించారు. అశ్వారావుపేట కి చెందిన రైతు ప్రసాద్ రావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఏం విజయభాస్కర్ మాట్లాడుతూ ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారికి గాని అలాగే ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు గాని దరఖాస్తులను అందించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులను క్షేత్రస్థాయి సందర్శన కొరకు అశ్వరావుపేట లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతు క్షేత్రాలలో కి తీసుకువెళ్లి, నేరుగా వివరించడం జరుగుతుందన్నారు.







సింగరేణి ఉత్తమ ఉద్యోగులకు నేడు సన్మానం





నవతెలంగాణ- కోల్ బెల్ట్

ఏరియాలో సింగరేణిలో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రతి ఏటా సన్మానించడం సంస్థకు ఆనవాయితీ. నేడు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు చేతుల మీదుగా వీరు సన్మానం అందుకోనున్నారు. ఏరియాలోని కేటీకే-1 ఇంక్లైన్ నుండి హెడ్ ఓవర్ మెన్ జి. చక్రపాణి, హాలర్ ఆపరేటర్ బంగారు కుమారస్వామి, కేటీకే-5 ఇంక్లైన్ నుండి హెడ్ ఓవర్ మెన్ అంకం శ్రీనివాస్, ఎస్డీఎల్ ఆపరేటర్ సిహెచ్. రమేష్ రెడ్డి,కేటికే- 6 ఇంక్లైన్ నుండి హెడ్ ఓవర్ మెన్ తోడే రాజన్న, ఫిట్టర్ కాగితపు సుమన్, కేటీకే ఓ సి -2 నుండి టెండాల్ పిల్లల కుమారస్వామి, కన్వేయర్ ఆపరేటర్ అల్లి చేరాలు, కేటీకే ఓసి-3(భూగర్భ గని) నుండి కోల్ కట్టర్ పొన్నం గోపాల్, ఫిట్టర్ పంజాల కనకయ్య, కేటీకే ఓ సి -3 నుండి జనరల్ మజ్దూర్ లు రొడ్డ శంకరయ్య, ఆర్. మల్లయ్యలను అధికారులు ఎంపిక చేశారు. బెస్ట్ సింగరేణియన్ గా కేటికే-8 ఇంక్లైన్ నుండి డి . భాస్కర్ ఫోర్ మెన్ (మెకానికల్) , ఉత్తమ అధికారిగా కే టి కే-1 నుండి సిహెచ్ .ప్రవీణ్ కుమార్ డివై ఎస్ ఈ ఎంపిక కాగా వీరిరువురు కొత్తగూడెంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో సంస్థ సి అండ్ ఎం డి ఎన్. శ్రీధర్ చేతుల మీదుగా సన్మానం అందుకోనున్నారు.



స్పోర్ట్స్ రూమును సద్వినియోగం చేసుకోవాలి

• **మోడల్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రేండ్ల సంతోష్**

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థిని విద్యార్థులు మోడల్ పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన స్పోర్ట్స్ రూమును సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రేండ్ల సంతోష్ అన్నారు. బుధవారం పాఠశాల స్పోర్ట్స్ రూమును నూతనంగా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంతోష్ మాట్లాడుతూ గత ఎంతో కాలంగా స్పోర్ట్స్ రూమ్ లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి ఒక స్పోర్ట్స్ రూంలో ఏర్పాటు చేసి స్పోర్ట్స్ పరికరాలను భద్రపరిచే విధంగా చర్యలు చేపట్టేందుకు వీలుగా ఈరోజు స్పోర్ట్స్ రూమును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఎండి నిజాముద్దీన్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



జీవ ఎరువుల వాడకం పై అవగాహన

నవతెలంగాణ వాజేడు

జీవ ఎరువుల వాడకంపై బుధవారం మండలంలో మండల వ్యవసాయ అధికారి గుంటక నర్సింహరావు ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఏటూరు నాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పంటల దిగుబడి కొరకు అత్యధికంగా భాస్వరం ఉన్న కాంప్లెక్స్ ఎరువులను విరివిగా వాడుతున్నారని, దీంతో భూమిలో భాస్వరం నిల్వలు పెరిగిపోయి భూసారం దెబ్బతినే ప్రమాదముందన్నారు. రైతులంతా భాస్వరం స్థిరీకరించే బాక్టీరియ వాడకాన్ని అలవర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పేరురూ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్, రైతులు పాల్గొన్నారు.